VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 13-07-2023 | సంపుటి : 04 | సంచిక : 273 | పేజీలు : 8 | వెల : రూ 3-00

# అసైన్డ్ భూములపై సర్వ హక్కులు



66,111 మందికి పూర్తి హక్కులు దఖలు
ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి ఆమోదం
అమరావతి సీఆర్‌డీఏలో 47 వేల ఇళ్ల నిర్మాణం
1966 గ్రామాల్లో ఎస్సీలకు శ్మశాన వాటికల ఏర్పాటు
వర్సిటీలో శాశ్వత అధ్యాపకుల పదవీ విరమణ 65 ఏళ్లు
అర్చకులకు రిటైర్‌మెంట్ లేకుండా చట్టసవరణ
కర్నూల్‌లో కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు 247 పోస్టులు మంజూరు
గండికోట రిజర్వాయర్ నిర్వాసితులకు రూ. 454 కోట్ల ప్యాకేజీ
కులవృత్తులకు ఇచ్చిన ఇనాం భూములపై నిషేధం ఎత్తివేత
ల్యాండ్ పర్చేజ్ స్కీం కింద దళితుల రుణాలు మాఫీ
ఏపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు ప్రకటన

అమరావతి,జూలై12: ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడున్నర గంటలపాటు 55 అంశాలపై కేబినెట్ భేటీ జరిగింది. సిఎం జగగన్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం పలు కీక నిర్ణయాలు తీసుకుంది. ఎస్ఐపీబీ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలపడంతో పాటు రాష్ట్రంలో పలు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు, భూ కేటాయింపులు చేసింది. అలాగే.. అసైన్‌మెంట్ ల్యాండ్ విషయంలో, నిరుపేదలకు ఇచ్చిన ల్యాండ్ విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో పలు ప్రణాళికలకు ప్రభుత్వం ఆమోదించింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. వైఎస్సార్ సున్నా వడ్డి పథకం అమలుకు.. ఎస్ఐపీబీ నిర్ణయాలకు కూడా ఆమోదం తెలిపింది. అలాగే జనవనరుల శాఖలో పలు నిర్ణయాలకు కూడా ఆమోదం ఇచ్చేశారు. అసైన్డ్ భూములపై అనుభవదారులకి సర్వ హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. 20 సంవత్సరాలకు ముందు కేటాయించిన భూములకు సైతం హక్కులు కల్పించేలా నిర్ణయించారు. దీంతో ఇతర రైతుల మాదిరిగానే వారికి క్రయ-విక్రయాలపై పూర్తి హక్కులు దక్కుతాయి. మొత్తం 63,191,84 ఎకరాల అసైన్ మెంట్ ల్యాండ్స్, లంక భూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఒరిజినల్ అసైనీలకు మాత్రమే ఇది వర్తించనుంది. ఒరిజినల్ అసైనీలు కాలం చేస్తే.. వారి వారసులకు ఈ నిబంధన వర్తిస్తుంది. 1966 రెవెన్యూ గ్రామాల్లో ఎస్సీలకు శ్మశాన వాటికల ఏర్పాటు నకు నిర్ణయిం తీసుకుంది. రాష్ట్ర విభజనకు ముందు ల్యాండ్ పర్చేజ్ స్కీం కింద దళితులకు ఇచ్చిన 16,213 ఎకరాలకు సంబంధించి వారు కట్టాల్సిన రుణాలు మాఫీ చేశారు. తద్వారా పూర్తి హక్కులు కల్పిస్తారు. వైఎస్సార్ సున్నా వడ్డీ ఈ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి వచ్చిన క్లియరెన్స్‌తో..అమరావతి సీఆర్‌డీఏలో 47 వేల ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

వర్సిటీలో శాశ్వత అధ్యాపకుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంచేందుకు కేబినెట్ ఓకే చెప్పింది. ఇకపోతే రాష్ట్రంలో అర్చకులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు అందించే దిశగా అడుగులు వేస్తోంది. అర్చకులకు రిటైర్‌మెంట్ లేకుండా చట్టసవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగుల్లాగే దేవాదాయ శాఖ ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. టోఫెల్ పరీక్షలకు ప్రభుత్వ విద్యార్థులకు శిక్షణ కోసం ప్రముఖ విద్యాసంస్థ ఈటీఎస్‌తో చేసుకున్న ఒప్పందానికి కేబినెట్ ఆమోదించింది. కర్నూల్‌లో కేన్సర్ ఇనిస్టిట్యూట్‌కు 247 పోస్టులు మంజూరుచేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జులైలో చేపట్టబోయే పలుసంక్షేమ పథకాలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం జిల్లా భావన పాడు -మూలపేట పోర్టు నిర్మాణం కోసం రూ. 3,880 కోట్లు రుణం. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ అనుమతించింది.

## 49 వ వార్డ్ నుంచి ఎస్ వి దంపతుల సమక్షంలో వైస్సార్సీపీ పార్టీ లోకి భారీగా చేరికలు





కర్నూలు, జులై 12విభారె న్యూస్ :మాజీ ఎమ్మెల్యే ప్రజా నేత శ్రీ ఎస్ వి మోహన్ రెడ్డి గారు మరియు కర్నూలు ఆత్మీయ సోదరి శ్రీ ఎస్ వి విజయ మనోహరి గార్ల ఆధ్వర్యంలో నగరం లోని 49 వ వార్డ్ కు చెందిన కల్లా నరసింహా రెడ్డి మరియు కల్లా నాగవేణి రెడ్డి లు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ శ్రీ రాఘవేంద్ర నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 2000 వేల మంది వైస్సార్సీపీ పార్టీ లో చేరారు. వారికీ ఎస్ వి దంపతులు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అంతకు ముందు ఎన్ ఆర్ పేట మధర్ థెరిస్సా సర్కిల్ నుంచి మున్సిపల్ ఆఫీస్ మీదుగా ఎస్ వి కాంప్లెక్స్ సర్కిల్ లోని మహానేత దివంగత వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగన్నన్న ప్రజా బందు అని పేద వారికీ మంచి చేసి వారి భవిష్యత్ ను మార్చాలి అనే గొప్ప ఆశయం కలవారు అని అందుకే నగరం లో అనేకమంది తమ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ లో చేరుతున్నారు అని, వైస్సార్సీపీ పార్టీ కి నగరం లో తిరుగు లేని శక్తి గా తయారు చేయడం తమ ముందున్న కర్తవ్యం అని తెలియ చేసారు. శ్రీమతి కె నాగవేణి మాట్లాడుతూ నగరం లో అభివృద్ధి ఒక్క ఎస్ వి మోహన్ రెడ్డి ద్వారా నే సాధ్యం అని, పిలిస్తే పలికే మరియు కార్యకర్తల కు నిత్యం అందుబాటులో ఉండే ఎస్ వి దంపతుల నెత్రుత్వం లో జగన్నన్న మల్లి ముఖ్య మంత్రిని చేయడం కొఅకు తాము కృషి చేస్తాం అని తెలిపారు కార్యక్రమం లో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## బడు ఈడు పిల్లల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

( జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల మా ప్రతినిధి జూలై 12 విభారె న్యూస్ :-బడి ఈడు పిల్లల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చైల్డ్ ఇన్ఫో అడ్మిషన్ ప్రోగ్రాం పనితీరును కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే కి సంబంధించి ఇంటర్మీడియట్ లో విద్యార్థులు ఎంతమంది అడ్మిషన్ పొందారు, ఇంటర్ ఫెయిల్ అయి తిరిగి కళాశాలలో చేరిన విద్యార్థులు ఎంతమంది తదితర వివరాలు పై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలలో చైల్డ్ ఇన్ఫో అడ్మిషన్ పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి చైల్డ్ ఇన్ఫోలో నమోదు కావాలన్నారు. అడ్మిషన్ సమయంలో టిసి, స్టడీ ఇతర సర్టిఫికెట్ల జారీలో ఆటంకాలు ఎదురైతే సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్ లతో సంప్రదించి క్లియర్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో వాలంటీర్ ఏవిధంగా లాగిన్ అయి నమోదు చేస్తున్నాడన్న అంశాలపై కలెక్టర్ ఆరా తీస్తూ ఇద్దరు విద్యార్థుల డేటాను ఓపెన్ చేసి పరిశీలించారు. 5 నుండి 18 సంవత్సరాల్లోపు బడి బయట ఉన్న పిల్లలందరూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో కచ్చితంగా నమోదై పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, ఆర్ఐఓ గురువయ్య శెట్టి, డిఐఈఓ సునీతా, కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖర్ ఉపాధ్యాయ బృందాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలి



ఆళ్ళగడ్డ ప్రతినిధి జులై 11 విభారె న్యూస్ :- రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి, ఆళ్లగడ్డ కోఆర్డినేటర్ శంసుల్ హక్ అన్నారు.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై రాజకీయ కక్ష సాధింపు నిరసనగా ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగటి లక్ష్మి నరసింహా యాదవ్ పిలుపుమేరకు బుధవారం విజయవాడలోని ధర్నా చౌక్ లో సత్య గ్రహ మౌన దీక్ష కార్యక్రమంలో శంసుల్ హక్ తో పాటు ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా, డిసిసి ఉపాధ్యక్షులు గంధం మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంసుల్ హక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోలీసులను, న్యాయ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ నాయకుల మీద, ప్రతిపక్షాల మీద కేసులు పెట్టి అధికారం చలాయిస్తున్నదన్నారు. తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో ఎన్నో డ్రామాలాడిందని, అందరినీ మోసం చేసిందని విమర్శించారు.. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు,ఇంధనం ధరలు తదితర వాటితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు.. ప్రస్తుతం ఎన్నికల సమయం దగ్గరలో ఉంది కాబట్టి దేశంలోని ప్రజలను నాశనం చేసేందుకు యూనిఫాం సివిల్ కోడ్ తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.. ఈ చట్టాన్ని అన్ని మతాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు.. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.. నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు..

## వాలంటీర్ల తీరుతో ప్రమాదం పొంచి ఉంది: చంద్రబాబు

అమరావతి: భాజపాతో తెదేపా పొత్తుంటుందంటూ కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు స్పందించారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు.ఎవరెవరో మాట్లాడిన వాటిపై స్పందించి చులకన కాదల్చుకోలేదని వ్యాఖ్యానించారు. వాలంటీర్ల వ్యవస్థపైనా ఆయన మాట్లాడారు."దగాపడ్డ ఏపీ రాష్ట్ర ప్రయోజనాలే ఇప్పుడు నాకు ముఖ్యం. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే నా లక్ష్యం. పెద్ద బాధ్యత నాపై ఉన్నప్పుడు పెద్ద ఆలోచనలూ అవసరం. పోరాడితే కేంద్రం దిగొస్తుందనడానికి జల్లికట్టు ఘటనే ఉదాహరణ. ఓట్ల అవకతవకలపై దిల్లీ వరకు వెళ్లి పోరాడతాం. వాలంటీర్లు పౌరసేవకు పరిమితం కాకుండా రాజకీయాల్లో జోక్యం చేసుకుంటే కుదరదు. వ్యక్తిగత సమాచారాన్ని వాలంటీర్లు సేకరించడం ద్రోహం.. దీనివల్ల చాలా ప్రమాదం పొంచి ఉంది. తెదేపా అధికారంలోకి వస్తే ప్రజాసేవ వరకే వాలంటీర్ల సేవలు పరిశీలిస్తాం" అని చంద్రబాబు చెప్పారు.



## పార్టీలకు అతీతంగా ప్రజల కోసం వాలంటీర్ల వ్యవస్థ ఉండాలి: ఎంపీ కేశినేని నాని

విజయవాడ: వాలంటీర్ల వ్యవస్థ పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేయాలని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ఏ వ్యవస్థ అయినా మంచిదే అని అభిప్రాయం వ్యక్తం చేశారు.విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎంపీ కేశినేని నాని రైతులకు రాయితీపై రెండో దశలో 25 ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థపై స్పందించారు. మంచి చేసే ఏ వ్యవస్థనైనా ప్రోత్సహించి కొనసాగిస్తామని తెదేపా అధినేత చంద్రబాబు ఇప్పటికే చెప్పారని గుర్తు చేశారు. అధికార పార్టీ కోసం పనిచేయని వాలంటీర్లతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రైతు ఆనందంగా ఉండాలని.. అన్నదాతలు బాగుండాలనేదే తెదేపా ఆకాంక్షగా అని పేర్కొన్నారు. గతంలో రాయితీపై చంద్రబాబు రైతులకు ట్రాక్టర్లు అందించారని.. తెదేపా అధికారంలో లేకపోవడంతో రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతోనే రాయితీపై 1000 ట్రాక్టర్లను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేశినేని కోరారు.

# సంపాదకీయం

గురువారం 13-07-2023

## గవర్నర్ సంతుష్టి రాజకీయాలేనా

ముఖ్యమంత్రి సలహా లేకుండా ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు ఉందా అనేది కీలకమైన ప్రశ్న. భారత గణతంత్రంలోని గవర్నర్లకు, బ్రిటిష్ కాలంనాటి గవర్నర్ల లాగా మంత్రులను ఎంపిక చేసే అధికారం లేదు. ఆర్టికల్ 164ను రూపొందిస్తున్నప్పుడు, ఒక మంత్రిని ఎంపికచేసే, ఏకపక్షంగా తొలగించే వలసకాల గవర్నర్ అధికారాలను తొలగించారు. సీఎం సిఫార్సు చేసిన వ్యక్తిని మాత్రమే గవర్నర్ నియమించగలరని ఈ నిబంధన స్పష్టం చేస్తోంది. కాబట్టి, ముఖ్యమంత్రి సలహా లేకుండా ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు లేదనేది స్పష్టం.ముఖ్యమంత్రి సలహా లేకుండా సిట్టింగ్ మంత్రిని తొలగించడం ద్వారా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాజ్యాంగపరంగా అరు దైన సాహసోపేత ప్రయోగం చేశారు. వాస్తవానికి, ఆదేశం జారీ చేసిన కొన్ని గంటల్లో, ఆయన దానిని నిలిపివేశారు. అయినా ఈ చర్య రాజకీయ వర్గాల్లో కలకలం రేపడంతో పాటు రాజ్యాంగవేత్తలనుగ్ర్భాంతికి గురి చేసింది. అటార్నీ జనరల్ అభిప్రాయం తీసుకోవాలంటూ కేంద్ర హోంశాఖ సూచించిందని అనంతరం గవర్నర్ వెల్లడించారు. దేశంలోని అత్యున్నత న్యాయ అధికారిని సంప్రదించకుండా, ముఖ్యమంత్రి తప్పనిసరి సలహా లేకుండా, అసెంబ్లీలో పూర్తి మెజా రిటీ ఉన్న ప్రభుత్వ మంత్రిని తొలగించాలనే అపూర్వమైన ఉత్తర్వు జారీ చేయడం విస్మయం కలిగిస్తోందరాజ్యాంగంలోని ఆర్టికల్ 164, 'గవర్నర్ సంతుష్టి (ప్లెజర్)తో ఉన్నంతకాలం మంత్రులు తమ బాధ్యతలు నిర్వహిస్తారు' అని చెబుతోంది. ఇది ఒక మంత్రి మనుగడ పూర్తిగా గవర్నర్ ఇష్టా నిష్టాలపై ఆధారపడి ఉందనీ, ఏ మంత్రి పట్ల అయినా గవర్నర్ తన సంతుష్టిని ఉపసంహరించుకోవచ్చునీ అభిప్రాయాన్ని కలిగించవచ్చు. 'గవర్నర్ సంతుష్టి' అనేది ఇక్కడ కీలకమైన అంశం. దాని నిజమైన భావాన్ని అర్థం చేసుకోవాలంటే, మనం భారత ప్రభుత్వ చట్టం, 1935లోని సెక్షన్ 51కి వెళ్లాలి.సెక్షన్ 51లోని సబ్‌సెక్షన్ (1) ప్రకారం, గవర్నర్ తన విచక్షణ మేరకే మంత్రులను పదవుల్లోకి ఎన్ను కోవాలి. అదేవిధంగా సెక్షన్ 51లోని సబ్?సెక్షన్ (5) మంత్రుల ఎంపికకు, తొలగింపునకు సంబంధించి గవర్నర్ తన విధిని విచక్ష ణతో అమలు చేయాలని చెబుతోంది. ఆ విధంగా, భారత ప్రభుత్వ చట్టం, 1935లోని సెక్షన్ 51, మంత్రులను ఎన్నుకోవడానికీ, వారిని తొలగించడానికీ గవర్నర్‌కు విచక్షణాధికారాలను అందిస్తోంది.భారత ప్రభుత్వ చట్టంలోని నిబంధనలను మన రాజ్యాంగం పెద్ద ఎత్తున పునరుత్పాదన చేసిందనేది అందరికీ తెలిసిన విషయమే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 163, 164లో సెక్షన్ 51 గణనీయంగా పునరుత్పాదన అయింది. అటువంటి నిబంధనలో సంతుష్ట సిద్ధాంతం ఒకటి. కానీ రాజ్యాంగ నిర్మాతలు దీనికి సంబంధించి కీలకమైన మార్పు చేశారు. ఆర్టికల్ 164ను రూపొందిస్తున్నప్పుడు, వారు ఒక మంత్రిని ఎంపికచేసే, ఏకపక్షంగా తొలగించే వలసకాల గవర్నర్ అధికారాలను తొలగించారు.అంటే భారత గణతంత్రంలోని గవ ర్నర్లకు, బ్రిటిష్ కాలంనాటి గవర్నర్ల లాగా మంత్రులను ఎంపిక చేసే అధికారం లేదు. పైగా ముఖ్యమంత్రి సలహా లేకుండా మంత్రిని తొల గించే విచక్షణాధికారం గవర్నర్‌కు లేనప్పుడు సంతుష్ట సిద్ధాంతం దాని బలాన్ని కోల్పోతుంది. పైగా రాష్ట్ర కార్యనిర్వాహక అధిపతి అయిన ముఖ్యమంత్రి నుండి సలహా వచ్చినప్పుడు దాన్ని నిర్వర్తించడం లాంఛనప్రాయంగా మారుతుంది. కాబట్టి, ముఖ్యమంత్రి సలహా లేకుండా ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు లేదని స్పష్టంగా నిర్ధారించవచ్చు.గవర్నర్ తీసుకునే అలాంటి చర్య రాజ్యాంగ వ్యవస్థపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో కూడా మనం తీవ్రంగా పరిగణించాలి. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని ప్రమాణం చేసిన గవర్నర్, మంత్రులను ఇష్టానుసారంగా తొలగించడం ద్వారా రాజ్యాంగ వ్యవస్థను అస్థిరపరిచే ప్రమాదం ఉంది. స్వతంత్రంగా అమలు చేయగల కార్యనిర్వాహక అధికారం గవర్నర్‌కు లేదని గుర్తుంచుకోవాలి.ఆర్టికల్ 153 ప్రకారం, రాజ్యాంగంలో పేర్కొన్న విచక్షణ విధులు మినహా, అతని అన్ని విధులు మంత్రిమండలి సహాయం, సలహాపై మాత్రమే నిర్వహించబడతాయి. 1974 నాటి శంశేర్ సింగ్ కేసులో, ఎన్ను కోబడిన ప్రభుత్వానికి సంబంధించినంతవరకు గవర్నర్ అధికారాలకు సంబంధించిన చట్టాన్ని సుప్రీంకోర్టు స్పష్టంగా నిర్దేశించింది. తదుపరి నిర్ణయాలన్నీ దానిని పునరుద్ఘాటించాయి. కాబట్టి, మన రాజ్యాంగ వ్యవస్థలో గవర్నర్ స్థానంపై చట్టం స్థిరపడింది.అలాగే, మంత్రిని నియమించడం లేదా తొలగించడంలో గవర్నర్‌కు విచక్షణాధికారం లేదని ఆర్టికల్ 164 స్పష్టం చేసింది. రెండూ సీఎం పరిధిలోనే ఉన్నాయి. గవర్నర్‌పై కాకుండా సీఎం విశ్వాసం ఉన్నంత వరకు మాత్రమే మంత్రులు క్యాబినెట్‌లో ఉండగలరు.గవర్నర్ అత్యున్నత రాజ్యాంగ కార్యనిర్వాహకుడు. ఆయన ఆదర్శప్రాయమైన నిష్పాక్షికతతో వ్యవహరించాలి. క్రియాశీల రాజకీయ నాయకులను గవర్నర్లుగా నియమించకూడదని రాజ్యాంగ అసెంబ్లీలో కొంతమంది సభ్యుల నుండి డిమాండ్ వచ్చింది. అటువంటి సూచనలు ఆ సమయంలో తీసుకోనప్పటికీ, రాజకీయ నాయకులు లేదా మాజీ అధికారులు రాజ్‌భవన్ లో పని చేసిన సమయంలో ప్రశంసనీయంగా పనిచేశారు.ఈ మహోన్నతమైన, ముఖ్యమైన రాజ్యాంగ పదవిని స్వీకరించే స్త్రీ పురుషులకు ఉంటున్న అనుకూలత, అర్హతల గురించి భారతీయ సమాజం చర్చను ప్రారంభించాల్సిన సమయం ఇది. మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా కొన్ని రాష్ట్రాల్లో రాజ కీయాల కేంద్రం మెల్లగా రాజ్ భవన్ వైపు మొగ్గుతోంది. ఇది కచ్చితంగా సానుకూలమైన ఆలోచన మాత్రం కాదు.

## రేమట గ్రామ రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే చలో అమరావతికి పిలుపునిస్తాం

**ఆర్వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్.**



కర్నూలు, జులై 12విభారె న్యూస్ :కర్నూలు:-మండలంలోని రేమట గ్రామానికి తక్షణమేరోడ్డు నిర్మాణం చేపట్టాలని కర్నూలు నగరంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో ఎస్.ఈ నాగరాజును రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్,ఆర్వీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ లు కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రోడ్డు పూర్తిగా పాడైపోయి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిన అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు గ్రామానికి అంబులెన్స్ సైతం రావడంలేదని రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలు జరిగి గ్రామ ప్రజలు మరణించిన ప్రజా ప్రతినిధులు అధికారులు చూసి చూడనట్లు ఎందుకు వివరిస్తున్నారని ఈ విషయమై అనేకసార్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ లను కలిసి విన్నవించిన నిధులు రాలేదన్న కారణంతో రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని చెబుతున్నారని రోడ్డు పూర్తిగా పాడైపోయి మూడున్నర సంవత్సరాలు గడిచిన ఇంకా నిధుల సాకుగా చూపిస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం దారుణమని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే గ్రామస్తులమంతా కలిసి చలో అమరావతికి పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. రాయలసీమ విద్యార్థి పోరాట సమితిఆర్ వి పి ఎస్

## ప్రభుత్వ హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తూ చనిపోయిన సి జనార్ధన్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఎక్స్పర్ట్ ఎండి ఆదుకోవాలని: సిఐటియు డిమాండ్



కర్నూలు, జులై 12విభారె న్యూస్ : సిఐటియు నగర కార్యదర్శి ఎం విజయ్ సిఐటియు నగర నాయకులు కే రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో ఎక్స్ పర్ట్ ఏజెన్సీ సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్న సి జనార్ధన్ రెడ్డి తంబు నెంబర్ 248 07/07/2023 శుక్రవారం రోజు విధులు నిర్వహిస్తూ ఉన్న సందర్భంగా బిపి ఎక్కువ అయ్యి స్పృహ తప్పి పడిపోయాడు వెంటనే అక్కడ ఉన్నటువంటి వారు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు కానీ ఆయన 12/7/2023బుధవారం రోజు చనిపోవడం జరిగింది ప్రభుత్వ ఆస్పటల్ సూపర్డెంట్ ఎక్స్ ఫర్ట్ ఏజెన్సీ ఎండి కరీముల్లా ఇన్సూరెన్స్ చేసినటువంటి డబ్బులను వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇచ్చి సి జనార్ధన్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియుగా డిమాండ్ చేశారు ప్రభుత్వ ఆస్పటల్ సెక్యూరిటీ గార్డ్ యూనియన్ నాయకులు బాల తిమ్మయ్య అయ్యన్న మోహన్ రావు నరసప్ప చరణ్ శంకర్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక బలోపేతానికై కృషి.



కర్నూలు, జులై 12విభారె న్యూస్ :ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక బలోపేతానికై కృషి చేస్తూ,



మరోవైపు మహిళలపై కొనసాగుతున్న వివక్షతకు, హింసకు వ్యతిరేకంగా పోరాడుతూ, మహిళల హక్కులకై రాజీలేని పోరాటాలు చేస్తుందని మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. నంద్యాల పట్టణంలోని స్థానిక గిరిసెంటర్ దగ్గరలో జిల్లా కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు ముడియం సునీత, జిల్లా ప్రధాన కార్యదర్శి కటికె భాను లతో కలిసి ఆమె ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కమిటీ సభ్యులకు మహిళా ఐక్య వేదిక కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షురాలు ఈడిగ భారతమ్మ, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, బేతంచర్ల మండల అధ్యక్షురాలు కొమ్ము పెద్దక్క, డోన్ మండల అధ్యక్షురాలు చాకలి సరోజ, రుద్రవరం మండలం నాగస్వర్ణ, దొర్నిపాడు మండలం బత్తుల వరలక్ష్మీ, సువర్ణ, నారాయణమ్మ సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కట్టు శాతం పెంచుటకు థాయింగ్ మానిటర్స్ ఉపయోగించుకోవాలి





ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 11 విభారె న్యూస్:- పశువులలో కృత్రిమ గర్భధారణ సమయంలో వీర్యకణాలు చనిపోకుండా చక్కటి కదలికలతో కట్టు శాతం పెంచుటకు థాయింగ్ మానిటర్స్ ను ఉపయోగించుకోవడం వల్ల సాధ్యమవుతుందని పశు సంవర్ధక శాఖ ఏడిఏ వరప్రసాద్ సూచించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘనీకృత వీర్యాన్ని ద్రవ రూపంలోకి మార్చుటకు ఘనీకృత స్థితిలోని వీర్యకణాలను వేడినీటిలో ఉంచి తీయడం ద్వారా ద్రవరూపంలోకి మారుతుందన్నారు. ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని రైతులకు తోడ్పడాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమానికి తన వంతు సహాయం అందించిన న్యాయవాది ఆవుల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో పశు సంపద పెరిగి నాణ్యమైన పాల ఉత్పత్తిని ఈ థాయింగ్ మానిటర్స్ ను ఉపయోగించుకోవాలన్నారు. దాయింగ్ మనిటర్స్ అందించిన ఆవుల విజయభాస్కర్ రెడ్డి (లాయర్)ని, ఏడిఏ.వరప్రసాద్,సహాయ సంచాలకులు,డాక్టర్ ం. కొండారెడ్డి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్.ం.కొండారెడ్డి , డబ్ల్యు. కొత్తపల్లి పశువైద్యాధికారి కె.ఆర్.వి పుల్లయ్య,గోపాలమిత్ర బృందం, పాల్గొన్నారు.

## మామిదలపాడు గ్రామంలో ఉన్నప్రాథమిక పాఠశాల విలీనాన్ని ఆపాలి ఎస్ఎఫ్ ఐ



కర్నూలు, జులై 12విభారె న్యూస్ :మామిదలపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విలీనాన్ని ఆపాలని ఎస్ఎఫ్ఐ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి డీఈవో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేద బడుగు బలహీనవర్గ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారని కానీ గత సంవత్సరం మధ్యలో మూడు నాలుగు ఐదు తరగతులు స్టాంటన్ పురం లో ఉన్న ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో విద్యార్థిని విద్యార్థులు అంత దూరం పాఠశాలకు వెళ్లలేక మధ్యలోనే చదువుకు దూరం అవుతున్నారని ఎందుకంటే విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే హైవే రోడ్డు మరియు కెనాల్ ఉండడంతో ఏమైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని వారు అన్నారు. డీఈవో రంగారెడ్డి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారం చేయడం జరిగింది కాబట్టి మందలపాడు ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యాకూబ్ మరియు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్ సాయి ఉపాధ్యక్షులు నరసింహ తదితరులు పాల్గొన్నారు .

## పోరాటాల తో సాధించుకున్నాం

**ఎస్ ఎఫ్ ఐ నాయకులు బత్తిని ప్రతాప్**




నంద్యాల మా ప్రతినిధి జూలై 12 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో బుధవారం ఓ ప్రకటన ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ మేము చేసిన పోరాట ఫలితంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామున్ గారు గుర్తించి విద్యార్థుల కోరిక మేరకు నేషనల్ హైవే నుంచి మోడల్ స్కూల్ వరకు 25 లక్షలు రోడ్డు నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేసినందున కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లా పాణ్యం మోడల్ స్కూలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కల నెరవేరిందని. పాణ్యం మండలం సుగాలి మెట్ట వద్ద నేషనల్ హైవే నుంచి మోడల్ స్కూలు వరకు రహదారి నిర్మించాలని మోడల్ స్కూలు విద్యార్థులు అనేక సార్లు నిరసనలు ధర్నాలు నిర్వహించామని . విద్యార్థుల కోరిక మేరకు సుగాలి మెట్ట నేషనల్ హైవే నుంచి మోడల్ స్కూలు వరకు సి.సి. రోడ్డు నిర్మాణానికి రూ 25 -లక్షలను డి.ఎం.ఎఫ్ నిధులనుంచి విడుదల చేస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్, మనజీర్ జిలాని శామూన్ గారు ఉత్తర్వులను జారీచేశారని . ఇందుకు సంబందించిన రోడ్డు నిర్మాణపు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు.

## 300 కోట్లు విలువచేసే భూమిని కబ్జా చేసిన మంత్రి

**:-బర్తరఫ్ చేయాలంటూ సిపిఐ డిమాండ్**






కర్నూలు, జులై 12విభారె న్యూస్ :ప్రజల బాగోగులు చూడాల్సిన మంత్రులే కబ్జాదారులుగా మారుతున్నారు. కర్నూలు లాగా విలువైన భూములను మంత్రి మంత్రి తమ్ముడు కబ్జా చేస్తున్నారని సిపిఐ ఆరోపించింది. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, అధికార మదాన్ని అడ్డుపెట్టుకొని మంత్రి ఆదిమూలపు సురేష్ తమ్ముడు సతీష్ లు మున్సిపాలిటీ స్థలాన్ని, దర్గా ఇనామ భూములను కబ్జా చేసి దర్జాగా అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఆంటీ మంత్రులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం కబ్జా గురైన స్థలాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు, జగన్నాథం, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు బీసన్న, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ అండతో బాసరకు బయలుదేరిన విద్యార్థిని.....

కమాన్ పూర్ చదువుల తల్లికి చదువుకునేందుకు ఆర్థిక సోమత లేకపోవడంతో బాసరకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది దీంతో విషయం ఉపాధ్యాయులచే తెలుసుకున్న, కమాన్ పూర్ ఎంపీటీసీ 2 సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి నేనున్నానంటూ ఆర్థిక సహాయం అందించి బాసరకు పంపించారు. కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన అరికెళ్ళ అంజలి కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి బాసర ఐఐటీలో సీట్ సంపాదించుకుంది. కాలేజీలో చేరడానికి చివరి రోజు అవడం కారణంగా, సుందరం ఫౌండేషన్ సంస్థ సహాయంతో టీచర్స్, సుధాకర్ మరియు రమేష్ ఉపాధ్యాయుల సహకారంతో అంజలిని బాసర ఐఐటీ కాలేజీలో చేరడానికి బుధవారం తన తల్లితో బయలుదేరింది.ఆర్థిక సహాయం అందించిన ఎంపీటీసీ కి అంజలి తల్లిదండ్రులు అంజలి ధన్యవాదాలు తెలిపారు.

## రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

-రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు

-రైతుపక్షపాతిగా నిలుస్తున్న సీఎం కేసీఆర్

-మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్

మంథని అనేక ఏండ్లు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏనాడు రైతు సంక్షేమం కోసం పాటుపడలేదని, రైతులను మోసం చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల కరెంటు విషయంలో మాట్లాడిన తీరును నిరసిస్తూ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మదూకర్ ఆదేశాల మేరకు మంథని అంబేద్కర్‌చౌక్‌లో నిరసన చేపట్టి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలను రైతులను మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేస్తూ అనేక ఏండ్లు అధికారంలో ఉన్నారని, ఆనాడు రైతులకు, ప్రజలకు ఏలాంటి న్యాయం చేయలేదన్నారు. ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమాన్ని కోరి 24గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే దాన్ని జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డి విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. ఐసంక్షేమాన్ని చూసిన రైతులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ కుమ్ములాటల పార్టీగా పేరు తెచ్చుకుందని, అధికారం కోసం ఆరాటమే తప్ప వాళ్లకు ప్రజలు, రైతుల సంక్షేమం అవసరం లేదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మవద్దని, రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అని, మంథనిలో ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ గెలుస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జెడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సంపత్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్‌లు వీకే రవి, గర్రెపల్లి సత్యం, సమ్మయ్య, సీపతి బానయ్య, నాయకులు గొబ్బూరి వంశీ, నక్క శంకర్, సత్యనారాయణ, ఎంఎస్ రెడ్డి, నీలం రమేష్, ఎరుకల రవి, గుండా పాపారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీతో సహా ఆ రాష్ట్రాల నుంచి టమాట సేకరించండి : కేంద్రం



దిల్లీ: దేశవ్యాప్తంగా టమాట ధరలు రికార్డు స్థాయిలో మండిపోతున్నాయి. పలు చోట్ల కిలో టమాట రూ.200లు పలుకుతోంది. దీంతో వీటి ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలకు ఉపక్రమించింది.ప్రధాన వినియోగ కేంద్రాల్లో పంపిణీ చేసేందుకు గాను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వీటిని సేకరించాలని కేంద్ర సహకార సహకార సంస్థలైన నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ నేషనల్ కోఆపరేటివ్ కన్జుమర్స్ ఫెడరేషన్ లను ఆదేశించింది. దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని ప్రజలకు జులై 14నుంచి రాయితీ ధరకు టమాటాలను పంపిణీ చేస్తామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ వెల్లడించింది.దేశంలో అనేక చోట్ల కిలో టమాట ధర రూ.200కు చేరింది. పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో పంట దిగుబడి, సరకు రవాణాలో అంతరాయం కారణంగా టమాట ధర రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ఈ నేపథ్యంలో గత నెల రోజులుగా టమాట ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి రిటైల్ కేంద్రాల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.'గుజరాత్, మధ్యప్రదేశ్‌తోపాటు మరికొన్ని రాష్ట్రాలకు ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి టమాటాలు సరఫరా అవుతున్నాయి. ఏపీలోని మదనపల్లె నుంచి సరైన పరిమాణంలోనే వస్తున్నాయి. దిల్లీకి హిమాచల్‌తోపాటు కర్ణాటక నుంచి అధికంగా వస్తాయి. మహారాష్ట్రలోని, నారాయణ్‌గావ్, ఔరంగాబాద్‌తోపాటు మధ్యప్రదేశ్ నుంచి త్వరలోనే అదనపు పంట రానుంది. దీంతో త్వరలోనే టమాట ధరలు దిగివచ్చే అవకాశం ఉంది' అని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అంచనా వేసింది.

## నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే రాజీనామా: కోమటిరెడ్డి


హైదరాబాద్: తెలంగాణలో రైతులకు పేరుకే 24 గంటల విద్యుత్ ఇస్తున్నారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గంట కూడా సక్రమంగా ఇవ్వడంలేదని విమర్శించారు.నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఏ సబ్‌స్టేషన్ వద్దకైనా వెళ్దామని.. నిరంతరాయంగా విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపించాలన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పాటైన రాష్ట్రంలో ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని ఆరోపించారు.మూడు గంటలు కావాలా? లేక మూడు పంటల కావాలా? అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి మండిపడ్డారు. కావాలని సత్యాగ్రహ దీక్షను భగ్నం చేయడానికి భారాస చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. కాంగ్రెస్ బలపడుతోందనే భయంతోనే లేని విషయాన్ని ఉన్నట్లుగా సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీకి షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ రాష్ట్ర నాయకుడు, కౌన్సిలర్లు



నిర్మల్ : బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యుడు, నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ తిరిగి సొంతగూటికి చేరుకున్నాడు. బుధవారం దివ్యా గార్డెన్ లో అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన గులాబీ కండువా కప్పి అప్పాల గణేష్,వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు ఆయన అనుచరులను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. అంతకుముందు బైల్ బజార్ నుంచి దివ్యా గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. మహారాష్ట్ర మధ్యప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వివిధ పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు.మరోవైపు కొత్తగా ఏర్పడ్డ నిర్మల్ జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతుందని వెల్లడించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ లాంటి వారు సొంత పార్టీలోకి తిరిగి రావడం సంతోషంగా ఉందన్నారు. సమష్టిగా పని చేసి నిర్మల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, ,నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మారుగొండ రాము తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ లో చేరిన వారిలో అప్పాల గణేష్ తో పాటు కౌన్సిలర్లు కత్తి నరేందర్, సైండ్ల శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల రవి, తోట నర్సయ్య, గోపు గోపి, నేల అరుణ్ కుమార్, సాకీర్, అలీం, అప్పాల ప్రభాకర్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు యువకులు, కులసంఘాల నేతలు ఉన్నారు.

## 45 ఏళ్ల తర్వాత యమునా నది మహోగ్రరూపం.. దిల్లీలో భయంభయం



దిల్లీ: భారీ వర్షాలు ఉత్తరాదిన జల ప్రళయం సృష్టిస్తున్నాయి. దేశ రాజధాని దిల్లీ లో యమునా నది మహోగ్రరూపం దాల్చింది.45 ఏళ్ల క్రితం నాటి రికార్డును దాటి.. చరిత్రలో తొలిసారి నది నీటిమట్టం ఆల్‌టైం గరిష్ఠానికి చేరింది. దీంతో అనేక కాలనీల్లో వరద నీరు చేరింది. కేంద్ర జల కమిషన్ సమాచారం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి దిల్లీ పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటి మట్టం 207.55 మీటర్లకు పెరిగింది.హరియాణా నుంచి నీటిని విడుదల చేయడంతో దిల్లీలో యుమనా నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ఈ నది ప్రమాదకర స్థాయి 205.33 మీటర్ల కాగా.. ఆ మార్క్‌ను రెండు రోజుల క్రితమే దాటింది. 2013 తర్వాత మళ్లీ బుధవారం ఉదయమే 207 మార్క్‌ను తాకిన నది నీటిమట్టం.. ఈ మధ్యాహ్నానికి ఏకంగా 207.55 మీటర్లుగా నమోదైంది. ఈ స్థాయిలో నది నీటిమట్టం పెరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.దిల్లీ లో యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తూ ప్రమాద ఘంటికలు మోగిస్తుండటంతో దిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ కేంద్రం జోక్యాన్ని కోరారు. యమునా నది నీటి మట్టం స్థాయిలు మున్ముందు పెరగకుండా చూడాలని ట్విటర్‌లో విజ్ఞప్తి చేశారు. కేంద్ర జలసంఘం అంచనా వేస్తున్నట్టు 207.72 మీటర్లకు నీటి మట్టం స్థాయి పెరిగితే.. దిల్లీకి మంచిదికాదన్నారు. గత రెండు రోజులుగా దిల్లీలో వర్షాలు పడకపోయినప్పటికీ యమునా నది జలాలు అసాధారణ స్థాయిలో పెరుగుతున్నాయన్న కేజ్రీవాల్.. హరియాణాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటిని విడుదల చేయడమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. అందువల్ల, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యమునా నీటి స్థాయిలు పెరగకుండా జోక్యం చేసుకోవాలని కోరారు. 1978లో యమునా నది నీటి మట్టం 207.49 మీటర్లకు చేరడంతో దిల్లీలో భీకర వరదలు సంభవించాయి. ఇప్పుడు ఆ రికార్డును కూడా దాటడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే తీర ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించారు. మరోవైపు ప్రజలు నివసిస్తున్న కొన్ని కాలనీల్లోకి వరద ముంచెత్తింది. ఇళ్లు, మార్కెట్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.వరద పరిస్థితుల నేపథ్యంలో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఉన్నతాధికారులతో అత్యవసంగా సమావేశమయ్యారు. వరద ముప్పును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, వరదలు సంభవించే అవకాశమున్న ప్రాంతాల్లో దిల్లీ పోలీసులు ముందు జాగ్రత్తగా 144 సెక్షన్ విధించారు.

## ఉచితాలు వద్దంటున్న రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పాలి : మంత్రి పువ్వాడ

ఖమ్మం : ఉచితాలు వద్దంటున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథ్ పాలెం మండలం మంచుకొండ గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా



రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. రేవంత్ దొంగ.. డౌన్ డౌన్ రేవంత్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.మంత్రి పువ్వాడ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పేదలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే ఇక 3గంటల కరెంట్ వస్తుందని, మళ్లీ పాతరోజులు వస్తాయన్నారు. రైతులు, వ్యవసాయం గురించి రేవంత్ రెడ్డికి ఏం తెలుసని ప్రశ్నించారు. 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే రైతులు తమకు అనుకూలమైన సమయంలో పొలాలకు నీళ్లు పారించుకుంటున్నారని తెలిపారు. ఒక పక్క బీజేపీ రైతుల మోటర్లుకు మీటర్లు పెట్టాలంటోంది. మరోవైపు కాంగ్రెస్ 24గంటల విద్యుత్ వద్దు అంటోంది. ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్ హయాంలో రాత్రి కరెంట్ వల్ల కరెంట్ షాక్ లు, పాము కాట్లతో రైతులు చనిపోయిన ఘటనలు అనేక ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దళారుల కోసం, బీజేపీ పార్టీ ఆదాని, అంబానీ కోసం పనిచేస్తే కేసీఆర్ రైతుల కోసం పనిచేస్తున్నారని వెల్లడించారు . రైతుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

## ఈ నెలలో మరో 4 వందే భారత్ రైళ్లు.. రూట్లు ఇవే!



దిల్లీ: దేశంలో వందే భారత్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 25 రైళ్లను అందుబాటులోకి తెచ్చిన రైల్వే శాఖ..మరో 4 రైళ్లు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. జులై నెలాఖరులోనే వీటిని ప్రారంభించాలని చూస్తోంది. ఈ నాలుగు రైళ్లూ ఎనిమిదేసి కోచ్‌లతో నడవనున్నాయి. ఇందులో ఏడు ఛైర్ కార్లు, ఒక ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు ఉండనున్నాయి.ఈ నెలలో ప్రారంభించనున్న రూట్లలో దిల్లీ- చండీగఢ్, చెన్నై- తిరునల్వేలి, లఖ్‌నవూ- ప్రయాగ్‌రాజ్, గ్వాలియర్- భోపాల్ ఉండనున్నాయి. ఎనిమిదేసి కోచ్‌లు అంటే 556 మంది ప్రయాణించడానికి వీలుంటుంది. ప్రస్తుతం 25 రైళ్లు నడుస్తుండగా.. అందులో తొమ్మిది రైళ్లు ఎనిమిదేసి కోచ్‌లతోనే నడుస్తున్నాయి. కొత్త రైళ్లు కలిపితే మొత్తం వందే భారత్ రైళ్ల సంఖ్య 29కి చేరనుంది.దిల్లీ- చండీగఢ్ రూట్‌లో ఇప్పటికే శతాబ్ది సహా పలు రైళ్లు నడుస్తున్నాయి. అయినప్పటికీ ఈ రూట్‌లో ప్రయాణికుల నుంచి విపరీతమైన డిమాండ్ ఉంది. దీంతో వందే భారత్ రైలును తీసుకురావాలని రైల్వే శాఖ నిర్ణయించింది. లఖ్‌నవూ- ప్రయాగ్‌రాజ్ వందే భారత్ రూట్‌లో కొత్త రైలు తేవడం ద్వారా యూపీలో ఈ రైళ్ల సంఖ్య మూడుకు చేరనుంది. త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్‌లో గ్వాలియర్- భోపాల్ మధ్య వందే భారత్ రైలును తీసుకురావాలని రైల్వే శాఖ నిర్ణయించినట్లు తెలిసింది.తెలుగు రాష్ట్రాలకు మరో వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తుందని కొన్ని రోజుల క్రితం ప్రచారం జరిగింది. చెన్నై- తిరుపతి లేదా చెన్నై- విజయవాడ మధ్య ఈ రైలు ఉంటుందని వార్తలొచ్చాయి. అయితే, ప్రస్తుతానికి దక్షిణాదిలో చెన్నై- తిరునల్వేలి మధ్య ఈ నెలలోనే వందే భారత్‌ను తీసుకురావాలని రైల్వే శాఖ నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలకు మరో వందే భారత్ ఎప్పుడనేది చూడాలి.వందే భారత్ రైళ్లు అందుబాటులోకి వస్తున్నా కొన్ని రూట్లలో వాటికి ఆశించినంత డిమాండ్ ఉండడం లేదు. దీంతో కెపాసిటీ పెంచుకునేందుకు టికెట్ ధరలు తగ్గించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఆక్యుపెన్సీ తక్కువ ఉన్న మార్గాల్లో.. కేవలం వందే భారత్ రైళ్లు మాత్రమే కాకుండా ఛైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ తరగతులు కలిగిన అన్ని రైళ్లలో 25 శాతం వరకు టికెట్ ధరలు తగ్గించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. టికెట్ ధరలపై నిర్ణయం జోనల్ స్థాయి అధికారులకు రైల్వే బోర్డు అప్పగించింది. మరోవైపు ప్రస్తుతం నీలం రంగులో ఉన్న వందే భారత్ రైళ్లనే నడుపుతున్నారు. త్వరలో కాషాయం రంగులో ఉన్న వందే భారత్ రైళ్లు రానున్నాయి. ఇటీవల చెన్నైలోని కోచ్ ఫ్యాక్టరీలో ఈ రైళ్లను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పరిశీలించారు.

## ఎమర్జెన్సీ ల్యాండింగ్‌లో రన్‌వేపై దొర్లిన విమానం..



బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరిన ఓ విమానం సాంకేతిక లోపంతో క్షణాల్లోనే వెనక్కి మళ్లింది.అయితే ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో విమానం రన్‌వేపై అదుపుతప్పి ప్రమాదకరంగా దిగింది.. అదృష్టవశాత్తూ విమానం సురక్షితంగా ల్యాండ్ అవడంతో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు.హాల్ ఎయిర్‌పోర్టు నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరిన ప్రీమియర్ 1ఏ విమానం వీటీ-కేబీఎన్‌లో సాంకేతిక సమస్య ఎదురైంది. ఈ విమానం టేకాఫ్ అయిన తర్వాత ముందు వైపునున్న నోస్ ల్యాండింగ్ గేర్ రీట్రాక్ట్ అవలేదు. దీంతో విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. హాల్ ఎయిర్‌పోర్టులో విమానం దిగుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై నీరు నిలిచింది. ఆ నీటిలోనే విమానం ముందుకెళ్లింది. అప్పటికే నోస్ ల్యాండింగ్ గేర్ సరిగా లేకపోవడంతో ఒక్కసారిగా ముందుకు దొర్లింది. విమానం ముందు భాగం రన్‌వేను తాకి కొంతదూరం అలాగే ముందుకెళ్లింది. చివరకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది. ఘటన సమయంలో విమానంలో ఇద్దరు పైలట్లు మాత్రమే ఉన్నారు. ప్రయాణికులెవరూ లేరని డీజీసీఏ తెలిపింది.

## త్వరలో కొత్తింటికి మారబోతున్న రాహుల్..!

హైదరాబాద్:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ త్వరలో కొత్త ఇంటికి మారబోతున్నట్లు తెలుస్తోంది. దక్షిణ ఢిల్లీలోని నిజాముద్దీన్ ఈస్ట్ బీ2 ప్రాంతంలోని త్రీ బెడ్రూమ్ ఫ్లాట్‌కు షిఫ్ట్ అవ్వాలని యోచిస్తున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి.మోదీ ఇంటిపేరుకు సంబంధించిన కేసులో రాహుల్ తన లోక్ సభ సభ్యత్వాన్ని కోల్పోయిన విషయం తెలిసిందే. మార్చిలో ఎంపీగా తనపై అనర్హత వేటు పడటంతో ఏప్రిల్ 22న రాహుల్ గాంధీ అధికారిక బంగ్లాను ఖాళీ చేశారు. ఇక అప్పటి నుంచి రాహుల్ తన తల్లి సోనియా గాంధీ నివాసంలోనే ఉంటున్నారు. నాటి నుంచి ఇంటి కోసం వెతుకుతున్న రాహుల్.. ఇకపై నిజాముద్దీన్ ఈస్ట్‌లోని ఇంటికి మారాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.రాహుల్ మారబోయే త్రీ బెడ్రూమ్ ఫ్లాట్ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కు చెందినది. ఆ ఇంటిని మాజీ సీఎం 1991 లో కొనుగోలు చేశారు.

# ఏపీ ఉద్యోగులలో కొత్త చిచ్చు

తిరుపతి, జూలై 12, ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నత వ్యవహారంలో 20ఏళ్లుగా అమలవుతున్న నిబంధనల్ని పక్కన పెట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించడం ఉద్యోగుల ఆగ్రహానికి కారణమైంది. పదోన్నతుల్లో ప్రస్తుత కేటగరీలను కాకుండా ఇనిషియల్ క్యాడర్‌ను పరిగణలోకి తీసుకోవాలనే నిర్ణయంపై ఉద్యోగులు భగ్గు మంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల్లో కొత్త రగడ మొదలైంది. ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేపుడు ప్రస్తుతం పని చేసే స్థానంలో సీనియారిటీని కాకుండా, ఉద్యోగి నియామక తేదీ నుంచి సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలనే నిర్ణయం వివాదాస్పదంగా మారింది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఉద్యోగులు సోమవారం ఆందోళనకు సిద్ధమయ్యారు.ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులపై ప్రభావం చూపించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు రగిలిపోతున్నారు. ప్రభుత్వం ఏక పక్షంగా తీసుకున్న నిర్ణయం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల్ని హరించేలా ఉందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో ఆందోళనకు సిద్ధమయ్యారుప్రభుత్వ ఉద్యోగుల రిజర్వేషన్ల అమలులో ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉద్యోగుల పదోన్నతులపై ప్రభావం చూపించే నిర్ణయంపై కొందరు ఉన్నతాధికారుల కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. ఉద్యోగ వర్గాల్లో చీలిక తీసుకువచ్చేందుకే వక్ర భాష్యాలు చెబుతున్నారని మండి పడుతున్నారు. ఉద్యోగులు రకరకాల డిమాండ్లతో ఉద్యమాలు చేస్తుండటంతో వారి మధ్య చీలిక తీసుకొచ్చే క్రమంలో కొత్త వివాదాన్ని సృష్టించారని ఆరోపిస్తున్నారు.రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద, ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానంలో ఉన్న ఉద్యోగి కొన్నేళ్ల తర్వాత, తన ఉద్యోగంలో పై స్థానానికి ప్రమోట్ అయినపుడు, పదోన్నతి లభించిన తేదీ నుంచి ఆ తర్వాత వచ్చే ప్రమోషన్‌కు సీనియారిటీ పొందడానికి అర్హత పొందుతారు. దీనిని కాన్‌సీక్వెన్షియల్ సీనియారిటీగా పరిగణిస్తారు.2001లో ఆర్టికల్ 16(4ఏ)కు 85వ రాజ్యాంగ సవరణ చేయడం ద్వారా దీనిని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు వర్తింప చేశారు. ఈ రాజ్యాంగ సవరణను నాగరాజ కేసులో 2006ల ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. అంతకు ముందు 1995లో విర్పాల్ సింగ్ చౌహాన్ కేసు(1995), అజిత్ సింగ్ (1996) కేసుల్లో సుప్రీం కోర్టు పదోన్నతుల్లో ఇనిషియల్ క్యాడర్ సీనియారిటీని అమలు చేయాలని తీర్పులు ఇవ్వడంతో పెద్ద ఎత్తున ఆందోళన తలెత్తింది.ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌కు చెందిన ఓ వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ కేడర్‌లో పనిచేస్తూ, పనిచేసే చోట సీనియారిటీలో ఐదో స్థానంలో ఉంటే , అతని కంటే ఒకటి నుంచి నాలుగు స్థానాల్లో ఉన్న ఉద్యోగులు ఓపెన్ క్యాటగిరీ, బీసీ క్యాటగిరీలకు చెందిన వారు ఉన్నారని అనుకుందాం. క్యాడర్‌లో ప్రమోషన్లు ఇవ్వాల్సి వస్తే ఎస్సీ, ఎస్టీలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోతే,ఐదో స్థానంలో ఉన్న రిజర్వుడు అభ్యర్థికి అవకాశం ఇవ్వాలి. అతని తర్వాత ఒకటి నుంచి నాలుగు స్థానాల్లో ఉన్న వారికి ఆ తర్వాత ప్రమోషన్లు లభిస్తాయి. సీనియర్ అసిస్టెంట్ నుంచి తర్వాత సూపరింటెండెంట్ స్థానానికి పదోన్నతులు కల్పించాల్సి వచ్చినపుడు తొలుత ప్రమోషన్ లభించిన రిజర్వుడు అభ్యర్థులకు మొదట సీనియారిటీ ఉంటుంది.సీనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్ పదోన్నతి ఇవ్వాల్సి వస్తే సీనియర్ అసిస్టెంట్లలో సీనియర్లకు మొదటి పదోన్నతి లభించాల్సి ఉంటుంది. ఆ విభాగంలో అప్పటికే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు తగినంత ప్రాధాన్యత ఉంటే అప్పుడు అతని మొదటి నియామక తేదీని పరిగణలోకి తీసుకుంటారు. సీనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో ఎస్సీ,ఎస్టీ అభ్యర్థికి వచ్చిన సీనియారిటీ రిజర్వేషన్ ద్వారా వచ్చినందున, గతంలో అతను జూనియర్ అసిస్టెంట్ క్యాటగిరీలో ఐదో స్థానంలో ఉన్నందున అక్కడి సీనియారిటీని పరిగణలోకి తీసుకోవడాన్నే క్యాచ్ అప్ రూల్ థియరీగా పరిగణిస్తారుఈ విధానంలో తమకు ఎక్కువ నష్టం జరుగుతోందని దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరగడంతో 86వ రాజ్యాంగ సవరణ చేశారు. ఉద్యోగి పని చేసే స్థానంలో సీనియారిటీ కాకుండా అతను ఉద్యోగంలో చేరిన తేదీని పరిగణలోకి తీసుకుని పదోన్నతులు కల్పిస్తే అవకాశాలే దక్కవని ఆందోళనలు జరిగాయి. క్యాచ్ అప్ థియరీ, ఇనిషియల్ క్యాడర్ సీనియారిటీల వల్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఎక్కువ నష్టం జరుగుతోందని గుర్తించి 2001లో 85వ రాజ్యాంగ సవరణ చేశారు. ఫలితంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు కాన్‌సీక్వెన్షియల్ సీనియారిటీ వర్తించడం ప్రారంభమైందిదీని ప్రకారం షరూల్ ఆఫ్ రిజర్వేషన్ల ద్వారా పదోన్నత పొందిన తర్వాత, పదోన్నతి లభించిన తేదీ నుంచి వారికి సీనియారిటీ లభిస్తుంది. స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్ 33కు అదనంగా దీనిని చేర్చారు.ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే సమయంలో అయా క్యాడర్లలో ఎస్సీ, ఎస్టీలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోతే మాత్రమే రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తిస్తుంది. అలా కాకుండా తగినంత ప్రాతినిధ్యం సాధారణ సీనియారిటీ ఆధారంగానే రిజర్వేషన్ వర్తిస్తుంది.ఇప్పుడు ఆకస్మాత్తగా రిజర్వేషన్ల తుట్టెను ఏపీ ప్రభుత్వం కుట్ర ఉందని ఉద్యోగులు చెబుతున్నారు. ఉద్యోగుల్లో చీలిక తీసుకు రావడానికి ఇలా చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉద్యోగుల పదోన్నతుల్లో సరైన అవగాహన లేకుండా మధ్య స్థాయి అధికారుల ప్రమేయ ంతో కీలక నిర్ణయం తీసుకోవడం వెనుక దురుద్దేశాలు, వివక్ష దాగి ఉన్నాయని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. రిజర్వేషన్లపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న కొందరు ఐఏఎస్ అధికారులే దీనికి కారణమని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## జనసేన నిరసన

నూజివీడు నూజివీడు పట్టణంలో చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో నిర సన తెలిపి ప్రభుత్వానికి,స్థానిక నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేసిన జనసేన నాయకులు అనంత రం గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకం చేసిన జన సేన నాయకులు, కార్యకర్తలు. నిన్న అదే చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో వాలంటీర్లు,వైఎస్ఆర్పిపి నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోను చెప్పులతో కొట్టించడాన్ని ఖండించిన జనసేన నాయకులు.అనంత రం జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వాలంటీర్ల పై మాట్లాడిన నుండి జీతా లు తీసుకుంటూ వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నా రని రాష్ట్ర ప్రభుత్వంలోని వైసీపీ నాయకులు పై ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్య క్తం చేసారు.

# హైదరాబాద్ - విజయవాడ రహదారి విస్తరణ వివాదం

విజయవాడ, జూలై 12, హైదరాబాద్- విజయవాడ రహదారి (ఎన్‌హెచ్ 65)పై 181 కిలోమీటర్ల మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించాల్సిన అవసరం లేదని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ వెల్లడించింది. 40వ కిలో మీటరు నుంచి 221 కిలో మీటరు వరకు మొత్తం 181 కిలోమీటర్ల మార్గాన్ని 6 వరుసలుగా విస్తరించాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జీఎంఆర్ హెచ్వీపీఎల్ (జీఎంఆర్ హైదరాబాద్ - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్) ఆర్బిట్రేషన్ వెళ్లిందని, దానిపై తుది నిర్ణయం వెలువడిన తర్వాతే తదుపరి కార్యాచరణ ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. విభజన చట్టం కింద పదేళ్లలోపు ఏపీ - తెలంగాణల మధ్య రోడ్లను మెరుగు పరిచేందుకు ఏమేం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ దాఖలైన ఆర్టీఐ పై ఈ మేరకు సమాధానం ఇచ్చింది.ఈ ఆర్టీఐ ని సమాచార హక్కు కార్యకర్త ఇనగంటి రవి కుమార్ దాఖలు చేశారు. జాతీయ రహదారి - 65 (హైదరాబాద్ - విజయవాడ) దారిలోని 40 నుంచి 221 కిలో మీటరు వరకు 6 వరుసల నిర్మాణం చేపట్టాలని కన్సెషన్ అగ్రిమెంట్ లో ఉంది. ఒప్పందం ప్రకారం 2022 ఏప్రిల్ లో పనులు మొదలు పెట్టి 2024 ఏప్రిల్ నాటికల్లా పనులు పూర్తి చేయాలి. అయితే ఒప్పందం ప్రాకరం 4 వరుసల రహదారి అయితే రోజుకు 60 వేల ప్యాసింజర్ కార్ యూనిట్లు, 6 వరుసలు అయితే 90 వేల ప్యాసింజర్ కార్ యూనిట్లు రాకపోకలు సాగించేలా రహదారిని అభివృద్ధి చేయాలని ఉంది. అయితే ఈ దారిలో ప్రస్తుతం అంత ట్రాఫిక్ లేదని, 2029 నాటికి మొత్తం మార్గంలో ట్రాఫిక్

### 2029 కోసం మాస్టర్ ప్లాన్

60 వేల ప్యాసింజర్ కార్ యూనిట్లకు చేరుతుందని కే అండ్ కే ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ నివేదిక ఇచ్చింది. అందువల్ల ఈ మార్గంలో ప్రస్తుతం 6 వరుసల రహదారి అవసరం లేదని జాతీయ రహదారుల సంస్థ భావిస్తే ఒప్పంద సమయాన్ని మార్చవచ్చనచి ఒప్పందంలో ఉంది. ఈ కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం.. ప్రస్తుతం ఈ మార్గాన్ని 6 వరుసలుగా విస్తరించాల్సిన అవసరం లేదని ఎన్‌హెచ్ఏఐ చెప్పుకొచ్చింది. అయితే దీనికి వ్యతిరేకంగా ఒప్పంద సంస్థ జీఎంఆర్ హైదరాబాద్ - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆర్బిట్రేషన్ కు వెళ్లింది. ప్రస్తుతం ఈ 6 వరుసల విస్తరణ అంశంపై నిర్ణయం రావాల్సి ఉందని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ తెలిపింది. ఈ అంశంపై ఆర్బిట్రేషన్ వెలువరించే తీర్పును బట్టి దీనిపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. ఎన్‌హెచ్-65 లో మొదటి 14 కిలో మీటర్ల వరకు 6/8 వరుసల రహదారి ఇప్పటికే ఉంది. 14 నుంచి 40వ కిలోమీటరు వరకు రూ. 543 కోట్లతో 6 వరుసల నిర్మాణం జరుగుతోంది. ఈ పనులు 2024 అక్టోబర్ నాటికి పూర్తి అవుతాయని ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. ఎన్‌హెచ్-65లో 2015-18 మధ్యకాలంలో 46 బ్లాక్ స్పాట్లు గుర్తించారు అధికారులు. స్వల్ప కాల చర్యల కింద వీటి వద్ద కాలిబాట మార్కింగ్, సంకేత బోర్డులు, సోలార్ బ్లింకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ పేర్కొంది.

# 2 వేల కిలోమీటర్ల పాదయాత్ర మైలు రాయి

నెల్లూరు, జూలై 12, తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తయింది. నెల్లూరు జిల్లాలో శిలాఫలకాన్ని నారాలోకేష్ ఆవిష్కరించారు. జనవరిలో ప్రారంభమైన పాదయాత్ర నిరాటకంగా సాగుతోంది. పండుగ రోజులు.. ఓ కుటుంబ కార్యక్రమం.. మరో సారి ఎన్నికల నిబంధనల పేరుతో అడ్డుకున్న సందర్భం తప్ప? లోకేష్ తనకు అనారోగ్యమని.. లేకపోతే మరో వ్యక్తిగత కారణంతో కానీ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు. కాళ్లకు బొబ్బలెక్కినా నిరంతరాయంగా నడుస్తూనే ఉన్నారు.అసలు ఒక్క రోజు విరామం ఇద్దామనే ఆలోచనే రానీయడం లేదు. పైగా రోజంతా లోకేష్ షెడ్యూల్ చాలా బిజీగా ఉంటుంది. తెల్లవారు జాము నుంచి అర్ధరాత్రి వరకూ ఆయన ప్రజలు , పార్టీ క్యాడర్ మధ్యే ఉంటున్నారు. రోజూ వందల మందికి సెల్ఫీలు ఇస్తున్నారు. తనతో కలిసి నడిచేందుకు వస్తున్నవారందరితో మాట్లాడుతున్నారు. ఉదయం.. మధ్యాహ్నం? సాయంత్రం ఇలా ప్రతి సందర్భంలోనూ ఆయనచుట్టూ వందల మంది ఉంటున్నారు. అయినా ఎక్కడా చిన్న రిమార్క్ లేకుండా చిరునవ్వుతోనే ఉంటున్నారు. ప్రజల మధ్య ఉండటం తనకు ఇష్టమని చేతలతో చూపిస్తున్నారు. అదే సమయంలో తన పాదయాత్ర లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి ఆయన విభిన్న వర్గాలతో సమావేశం అవుతున్నారు. వారికి భరోసా ఇస్తున్నారు. ఎవరికైనా సాయం అవసరం అనుకుంటే తక్షణం చేస్తున్నారు. పాదయాత్రకు రాను రాను ఆదరణ పెరుగుతోందని టీడీప నేతలంటున్నారు. మొదట కుప్పంలో పాదయాత్ర ప్రారంభమైన తర్వాత చిత్తూరు జిల్లాలో పాదయాత్రకు జనం లేరంటూ చెప్పడానికి ప్రత్యర్థులు ప్రయత్నించారు కానీ ఇప్పుడు ఆ సాహసం చేయలేకపోతున్నారు. ఎందుకంటే ఎక్కడికక్కడ లోకేష్ వెంట నడిచేవారిలో పది వేల మంది కంటే తక్కువ ఎక్కడా ఉండటం లేదు. నిజానికి లోకేష్ సీఎం అభ్యర్థి కాదు.. ఓ పార్టీ అధ్యక్షుడు కాదు.. ఏ ప్రత్యేకమైన పదవిలో లేరు. కానీ పార్టీ కోసం పని చేసిన ఇమేజ్ ఆయనకు ఇలా అటెన్షన్ తీసుకొచ్చింది. పట్టుదలతో తన ఇమేజ్ మేకోవర్ చేసుకోవడంలో లోకేష్ అద్భుతమైన పురోగతి సాధించారని టీడీపీ క్యాడర్ సంతోషపడుతోంది. చివరికి లక్ష్యం చేరగలడని అందరిలోనూ నమ్మకం కలిగించారని అంటున్నారు. లోకేష్ పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తయింది. మరో రెండు వేల కిలోమీటర్ల దూరం సాగనుంది. నాలుగు వందల రోజుల పాటు నాలుగు వేల కిలోమీటర్ల లక్ష్యాన్ని నారా లోకేష్ పెట్టుకున్నారు. కుప్పం నుంచి ఇచ్చాపురం వరకూ యాత్ర సాగనుంది. రెండు వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తయిన సందర్భంగా పలువురు సోషల్ మీడియాలో నారా లోకేష్ ను అభినందించారు.

# కృష్ణా నదిపై తీగల వంతెనను అడ్డుకొని తీరుతాం...



### కర్ణాటకలో ఆస్తులు కాపాడుకోవడానికే అక్కడి అక్రమ ప్రాజెక్టులపై సీమ నేతలు మాట్లాడడం లేదు... రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

కర్నూలు జూలై 12 కర్నూలు జిల్లాలోని సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రాణాలు అడ్డుపెట్టి అయినా సరే అడ్డుకొని తీరుతామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కృష్ణానదిపై సిద్దేశ్వరం వద్ద తీగల వంతల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కి వ్యతిరేకంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని రోడ్లు భవనాల శాఖ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నదిపై సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టాలని ఎంతోకాలంగా తాము ఆందోళన చేస్తున్నామని వివరించారు. సిద్దేశ్వరమ్ వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపడితే ఇటు రాయలసీమతో పాటు అటు తెలంగాణ ప్రాంతానికి సాగునీరు అందుతుందని,ఇరు ప్రాంతాలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. దీంతోపాటు శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు నీరు అందించే అవకాశం ఉందని వివరించారు. సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టాలని రాయలసీమ వాసులు డిమాండ్ చేస్తుంటే అందుకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం అక్కడ తీగల వంతాన నిర్మాణానికి సానుకూలంగా వ్యవహరించడం సీమప్రాంతానికి అన్యాయం చేసినట్లేనని ఆయన ఖరాఖండిగా తేల్చి చెప్పారు. సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణానికి 1500 కోట్ల రూపాయలు కేటాయిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పు పట్టారు. సిద్దేశ్వరం మద్ద తీగల వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళితే దాన్ని అడ్డుకునేందుకు ప్రాణాలు అడ్డుపెట్టిన పోరాడుతామని స్పష్టం చేశారు. సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణాన్ని ఎలా చేస్తారో తాము కూడా చూస్తామని హెచ్చరించారు. తీగల వంతెన నిర్మాణానికి వ్యతిరేకంగా తాము పోరాడుతామని, ఈ క్రమంలో తమపై కాల్పులు జరిపిన వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని చెప్పారు. కర్ణాటకలో ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి అక్కడ అక్రమ ప్రాజెక్టు విషయంలో ఈ ప్రాంత నేతలు నోరు మెదపడం లేదని ఆయన విమర్శించారు. కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే సీమ ఎడారిగా మారిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల వల్ల సీమ ప్రాంతం జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ తాము ఎన్నిసార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ఇక్కడి నేతల్లో చలనం లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని వివరించారు. రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కంటే వారి స్వార్థ ప్రయోజనాలే ముఖ్యంగా భావిస్తున్నారని వివరించారు. అప్పర్ బద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని తమ వ్యతిరేకిస్తున్నామని, దీనికి తోడు మాన్వి ప్రాజెక్టును కూడా నిర్మిస్తామని కర్ణాటక ప్రభుత్వం చెబుతుందని బైరెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం వల్లే కర్ణాటక ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు ప్రాజెక్టు నిర్మాణానికి తె రతిస్తుందని వివరించారు. కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన అక్రమ ప్రాజెక్టులపై,కృష్ణా నది పై తీగల వంతెన నిర్మాణం పై ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, తెలంగాణ సీఎం కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కర్ణాటకలో జరుగుతున్న అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణానికి వ్యతిరేకంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి ఉద్యమం ఉధృతం చేస్తామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.

# పోలవరం నిర్మాణం రాష్ట్రానికే బాధ్యత

ఏలూరు, జూలై 12,జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణ విషయంలో ఎవరి బాధ్యతలు ఏంటన్న దానిపై కేంద్ర జల్ శక్తి శాఖ స్పందించింది. ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత పూర్తిగా కేంద్ర జల సంఘానిది అని వెల్లడించింది. అలాగే ఆ డిజైన్లకు అనుగుణంగా పక్కాగా నిర్మాణలు చేపట్టాల్సిన బాధ్యత ఏపీ సర్కారుది అని స్పష్టం చేసింది. ఒకవేళ ఏమైనా సందేహాలు, భిన్నాభిప్రాయలు ఉంటే ముందే వాటిని పరిష్కరించుకోవాలని... ఆ తర్వాత నిర్మాణ పనులు చేపట్టాలని పేర్కొంది. పోలవరంలో గైడ్ బండ్ ధ్వంసం అయిన విషయం అందిరీక తెలిసిందే. అయితే దానికి బాధ్యులు ఎవరనేది తేల్చే పని ఇంకా పూర్తి కాలేదు. నిజనిర్ధారణ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించలేదు. ఈ విషయంలో కాంట్రాక్టు సంస్థలు, జనవరుల శాఖ ఒకరినొకరు నిందించుకుంటున్నాయి. ఈక్రమంలోనే సోమవారం ఢిల్లీలో కేంద్ర శృజల్ శక్తి శాఖ ఓ సమావేశం నిర్వహించి స్పష్టత ఇచ్చింది. పోలవరంలో కొత్త డయాఫ్రం వాల్ పూర్తి స్థాయిలో మళ్లీ నిర్మించాలా లేక పాక్షికంగా నిర్మించి పాత డయాఫ్రం వాల్ కు దాన్ని జత చేయాలా అన్న అంశంపై వచ్చిన ప్రతిపాదనలు చర్చించి నిర్ణయం తీసుకోవాలని సమావేశం నిర్వహించారు. కేంద్ర జల్ శక్తి శాఖ ప్రత్యేక కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ కె.వోహ్రా, కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి ప్రధాన సలహాదారు వెదిరె శ్రీరాం ఈ భేటీ నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. అందరినీ సమనవ్వయ పరుస్తూ.. దేబశ్రీ ముఖర్జీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.నారాయణ రెడ్డి, పోలవరం చీఫ్ ఇంజినీర్ సుధాకర్ బాబు, ఆకృతుల విభాగం చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు అలాగే పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈఓ శివనందన్ కుమార్, సభ్య కార్యదర్శి ఎం రఘురామ్ తదితరులు హాజరయ్యారు. ఈక్రమంలోనే దయాఫ్రం వాల్ పై జాతీయ జల విద్యుత్తు పరిశోధన కేంద్రం సమర్పించిన నివేదిక ఆధారంగా డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ ఏయే ప్రతిపాదనలు చేసిందో వాటిని తీసుకోవాలని ఏపీ జలవనరుల శాఖకు సూచించారు.

# పైన ఫర్నిచర్...లోపల లిక్కర్

విశాఖపట్టణం, జూలై 12, త ఫర్నిచర్ కొనుగోలు కోసం వెళితే.. అక్కడ మద్యం దొరుకుతుందని మీకు తెలుసా..?! అది కూడా డిఫెన్స్ లిక్కర్ అయితే ఎలా ఉంటుంది..?! ఎస్.. కొందరి అవసరాలను ఆసరాగా చేసుకున్న విశాఖలో ఓ పాత ఫర్నిచర్ వ్యాపారి.. ఏకంగా డిఫెన్స్ లిక్కర్ లీగల్ బిజినెస్ స్టార్ట్ చేసేసాడు. ఒకటికి మూడు ఇంతలు రేటు వేసుకుంటూ అమ్ముకుంటూ రెండు చేతుల సంపాదిస్తున్నాడు. ఎట్టకేలకు పాపం పండడంతో అడ్డంగా బుక్కయ్యాడు.వాడో పాత ఫర్నిచర్ వ్యాపారి..! బదిలీపై వెళ్లిన నేవీ ఉద్యోగుల నుంచి ఫర్నిచర్ కొనుగోలు చేసి అమ్ముతూ ఉంటాడు. పేరుకే పాత ఫర్నిచర్ వ్యాపారం.. కానీ డిఫెన్స్ లిక్కర్ దందాకు కూడా పేరపడ్డాడు. ఫర్నిచర్ అమ్మగా.. వచ్చే డబ్బులకు బదులు కొంతమంది నుంచి డిఫెన్స్ మద్యం తీసుకోవడం వాడి నైజం. వాటిని మూడు వంతులు అధిక ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నాడు. ఎట్టకెలకు వాడి పాపం పండింది.విశాఖ జింక్ గేటు సమీపంలో హిమాచల్ నగర్ అనే ఒక ప్రాంతం ఉంది. అక్కడ పరంకుశం నళినీకాంత్ అంటే పేరు మోసిన వ్యాపారి. గత కొన్ని ఏళ్లుగా.. బాలాజీ ఓల్డ్ ఫర్నిచర్ షాప్ పేరుతో వ్యాపారం చేస్తున్నాడు. పారిశ్రమిక ప్రాంతం ఆపై నేవీ ఉద్యోగులు అధికంగా ఉండే ప్రాంతం కావడంతో అక్కడ వాడు బిజినెస్ మూడు పూలు ఆరు కాయలుగా సాగిపోతుంది. ఎవరైనా నేవీ ఉద్యోగులు బదిలీపై వెళ్తే.. వాళ్ల నుంచి పాత సామాన్లను తక్కువ ధరకే కొంటుంటాడు నలినీ కాంత్. బదిలీపై వెళ్లే నేవీ ఉద్యోగులు వాళ్లతో పాటు సామాన్లను తీసుకువెళ్లలేక నలినీకాంత్ షాపులో అమ్మేస్తూ ఉంటారు. ఫ్రిజ్జు బీరువాలు మంచాలు ఏసీలు ఇలా ? వస్తువులన్నీ కొనేస్తుంటాడు ఈ నళినీకాంత్. అవసరమైన వారికి వాటిని అమ్ముతుంటాడు.అయితే.. పాత ఫర్నిచర్, సామాన్లు అమ్మకంలోనూ ప్రత్యేకంగా దృష్టి పెట్టాడు. బదిలీపై వచ్చే ఉద్యోగులను టార్గెట్ చేస్తూ అమ్మేందుకు ప్రయత్నిస్తుంటాడు. వాళ్లనే ఎందుకు టార్గెట్ చేస్తాడు అంటే.. అందులో రెండు విధాల ప్రయోజనాలు ఉన్నాయి. మళ్లీ వాళ్లు బదిలీపై వెళ్తే ఆ సామాన్లను నలినీకాంత్ కే అమ్మేస్తారు. తిరిగి ఎవరైనా బదిలీపై వచ్చినట్టుగా అయితే అటువంటి సామాన్లను వాళ్లకు అమ్మి సొమ్ము చేసుకుంటాడు.ఫర్నిచర్ డిఫెన్స్ ఉద్యోగులను టార్గెట్ చేసుకొని అమ్మిన తర్వాత వాళ్ల నుంచి నేరుగా నగదు తీసుకున్నందుకు ఇష్టపడడు. సార్.. అవకాశం ఉంటే లిక్కర్ బాటిల్స్ ఇప్పించండి.

# తేనెతుట్టెను ఎలా వదిలించుకోవాలి



మనింటి దగ్గర తేనెతుట్టెను చూసినప్పుడు, దాన్ని వెంటనే తీసేయాలని ప్రయత్నిస్తాం, ఎందుకంటే తేనెటీగలు మన చుట్టూ ఉండటం అపాయకరం. కాకపోతే మనం గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే తేనెటీగలు వాతావరణంలో బ్యాలెన్స్ కి, మొక్కల పరాగ సంపర్కానికి, ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. మనం రోజూ తినే కాయగూరలు, పళ్ళు తేనెటీగల కారణంగానే తయారవుతాయి. మీరు ఈ కింది చిట్కాలని ఉపయోగించి తేనెటీగలను చంపకుండా తేనెతుట్టెను తీసేయవచ్చు.తేనెతుట్టెను అలా వదిలేయకండి,ఎందుకంటే అలా వదిలేస్తే కొద్దిసేపట్లో మీ ఇంటి ముందు మొత్తం తేనెటీగల ఇల్లుగా మారిపోతుంది.అది మీ కుటుంబానికి, పెంపుడు జంతువులకే కాదు, పక్కింటి వాళ్ళకి కూడా చాలా హానికరం.ఇది వినటానికి చాలా భయంగా అన్పిస్తుంది. కానీ కొన్ని విషయాలను గమనిస్తూ, కొన్ని పద్ధతులు పాటిస్తే తేనెటీగలను చంపకుండా తేనెతుట్టెను సులభంగా తొలగించవచ్చు.ముందు తేనెతుట్టె ఎక్కడుందో సరిగ్గా వెతకండిముందు



తేనెతుట్టె ఎక్కడుందో సరిగ్గా వెతకండిమీరు సులభంగానే మీ చుట్టుపక్కల తేనెతుట్టె ఎక్కడుందో కనిపెట్టవచ్చు. మీ ఇంట్లో ఒకటో లేదా రెండు తేనెటీగలు కన్పిస్తే,చుట్టుపక్కల ఎక్కడో దగ్గర్లోనే తేనెతుట్టె కూడా ఉంటుంది. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తేనెతుట్టెను తీసేయటం చాలా ముఖ్యం. కావాల్సిన పనిముట్లను అమర్చుకుని తేనెటీగలను వెతకండి,చంపొద్దు.తేనెటీగల సంరక్షకుడి సాయం తీసుకోండితేనెటీగల సంరక్షకుడి సాయం తీసుకోండిస్థానికంగా తేనెటీగలను పట్టుకొని వ్యాపారానికి వాడే సంరక్షకుల సాయం తీసుకోండి. ఈ సర్వీసు మీకు ప్రొఫెషనల్ పెస్ట్ కంట్రోల్ కంపెనీల ద్వారా దొరుకుతుంది. తేనెటీగల కీపర్ తేనెటీగలను చంపకుండా వాటిని తీసేసి పరాగ సంపర్కానికి, తేనెకోసం, మైనం కోసం వాడతారు. చాలామటుకు వివిధ కంపెనీలు తేనెతుట్టెలను ఉచితంగానే తొలగిస్తాయి, అందుకని మీకు తేనెతుట్టె కన్పిస్తే వెంటనే స్థానిక లిస్టింగ్స్ చెక్ చేయండి.తేనెటీగలకి పొగపెట్టండితేనెటీగలకి పొగపెట్టండితేనెతుట్టెల నుండి తేనెటీగలను బయటకి తొలగించటానికి మనం పొగ, అగరుబత్తిని వాడవచ్చు. వీటిని సాధారణంగా తేనెను కలెక్ట్ చేయాలనుకున్నప్పుడు తేనెతుట్టెలపై వాడతారు. పొగ,అగరుబత్తి వాడితే తేనెటీగలు నెమ్మదిగా తేనెతుట్టెను ఖాళీ చేస్తాయి. ఒకసారి తేనెతుట్టె ఖాళీ అయిందంటే, నెమ్మదిగా దాన్ని తొలగించవచ్చు. తేనెను పోగేసి, ఇంకా ఏమన్నా మిగిలితే కడిగేస్తే మళ్ళీ తేనెటీగలు ఆ ప్రదేశానికి ఆకర్షించబడవు.తేనెతుట్టె కింద రాత్రిపూట కాగితం లేదా కట్టెను కాల్చి పెట్టండితేనెతుట్టె కింద రాత్రిపూట కాగితం లేదా కట్టెను కాల్చి పెట్టండిమీరుండే చోట తేనెతుట్టె కన్పిస్తే,మీరు సాయంత్రం లేదా రాత్రిపూట దాని కింద కాగితం లేదా కట్టె ముక్కను కాల్చి పెడితే తేనెటీగలు పారిపోతాయి.తేనెటీగలు వాటి ఇంటికి చేరేసమయానికి పూర్తిగా డ్రస్ చేసుకుని వెళ్ళి కాల్చేసిరండి. తేనెటీగలకి దాక్కునే ప్రదేశాలు వదలకండి, లేకపోతే తప్పించేసుకుని మళ్ళీ వచ్చేస్తాయి.తేనెటీగలని ఆకర్షించే వస్తువులను తీసేయండితేనెటీగలని ఆకర్షించే వస్తువులను తీసేయండితేనెటీగలు నీళ్ళు లీకవుతున్న ట్యాంకులు, తెరచివున్న ఫౌంటేన్లకి ఎక్కువ ఆకర్షించబడతాయి. అందుకని తేనెటీగలు ఎక్కువ ఆకర్షించబడే ప్రదేశాలను, వస్తువులను తీసేయండి. తేనెటీగలను ఒక్కరోజు కూడా సౌకర్యవంతంగా ఉండేట్లు చూడద్దు



లేకపోతే అవి ఎప్పటికీ అక్కడనుంచి కదలవు. తేనెతుట్టెను పూర్తిగా నాశనం చేసేయండి, అప్పుడే వాటికి ఆ ప్రదేశంలో ఉండటం కష్టమని అర్ధమవుతుంది.తేనెతుట్టెను తీసేయడానికి మంచి సమయంతేనెతుట్టెను తీసేయడానికి మంచి సమయంమీరు బాగా పెరిగిన తేనెతుట్టెను నాశనం చేయటానికి మంచి సమయం వసంతకాలం ప్రారంభం లేదా చలికాలం చివరన. అదే తేనెతుట్టెను తీసేయటానికి మంచి సమయం ఎందుకంటే ఎక్కువ తేనెటీగలు ఉండవు. తేనెటీగలు పొద్దున్నే,సాయంకాలం తేనెతుట్టెలో విశ్రాంతి తీసుకుంటాయి. క్రిమిసంహారకాన్ని తుట్టెకి రాసి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తీసేయండి.మీకు అలర్జీ ఉంటే ఎవరైనా నిపుణుడిని పిలవండిమీకు అలర్జీ ఉంటే ఎవరైనా నిపుణుడిని పిలవండిమీకు అలర్జీ లేదని నిర్ధారించుకున్నాకే ఇందులో దిగండి, ఎందుకంటే మీకు అలర్జీ ఉంటే తేనెటీగ కుడితే దాని విషం మీకు తీవ్ర ఆరోగ్య సమస్యలైన శ్వాస ఆడటం కష్టమవటం,వాంతులు మొదలైనవి రావచ్చు. ఇవి అలర్జీ ఉన్నవారికి ప్రాణాంతకం కావచ్చు. ఆ కేసులో తప్పకుండా నిపుణుడిని పిలవడం మంచిది.తేనెతుట్టెను వదిలించుకోటానికి సబ్బునీళ్ళుతేనెతుట్టెను వదిలించుకోటానికి సబ్బునీళ్ళుతేనెతుట్టె బయట భాగాన్ని ఎవరైనా సులభంగా సబ్బునీళ్లతో కరిగించవచ్చు. ఒక భాగం లిక్విడ్ డిష్ సోప్ ను నాలుగు భాగాల నీళ్ళతో స్ప్రే బాటిల్లో కలిపి తేనెతుట్టెపై స్ప్రే చేయండి. దీన్ని పాటిస్తే మనం తేనెతుట్టెను కొంతవరకు నాశనం చేయవచ్చు.సరిగ్గా తయారవండిసరిగ్గా తయారవండితేనెతుట్టెను తీయడానికి వెళ్లటానికి,మీరు సరిగ్గా తయారవటం ముఖ్యం. లేత రంగు బట్టలు, మెత్తగా ఉన్నవి వేసుకోండి లేకపోతే తేనెటీగలు వేగంగా మారిపోతాయి. మరీ పల్చని బట్టలు వేసుకోవద్దు లేకపోతే తేనెటీగలు కుడితే మచ్చలు పడిపోతాయి.మందపాటి గ్లోవ్స్,తలకి హెల్మెట్ లాంటిది పెట్టుకోండి, తేనెటీగల నుండి రక్షణ లభిస్తుంది. భారీ ఫెర్ఫ్యూమ్స్ లేదా డియోడరెంట్లు ఈ సమయంలో వాడవద్దు ఎందుకంటే తేనెటీగలు పువ్వుల వాసనకి, ఈ వాసనకి కన్ఫ్యూజ్ అవుతాయి.

# క్రమం తప్పకుండా మన ఇంట్లో శుభ్రం చేసుకోవలసిన కొన్ని ప్రదేశాలు!



పగలంతా ఎక్కడెక్కడ పనిచేసి వచ్చినా రాత్రి వేళకు ఇంటికి చేరుకున్నాకే మన శరీరం, మనసుకు శాంతి మరియు విశ్రాంతి లభిస్తాయి. ఇందువల్లనే ప్రతిఒక్కరు తమకు సొంత ఇల్లు ఉండాలని తాపత్రయ పడటమేకాక, ఆ ఇంటిపై మమకారాన్ని పెంచుకుంటారు. అంతేకాక, వారి ఇంటిని సంరక్షించుకుంటూ, నాణ్యమైన ఉత్పత్తులు మాత్రమే ఇంట్లో ఉండేట్టు అమర్చుకుంటారు.ఒకసారి ఇవన్నీ జరిగాక, వారి దృష్టి అంతా, తమ ఇంటిని అందంగా ఉంచుకోవడంపై నిలుపుతారు. అందమైన కనిపిస్తోంది నిర్ధారించడానికి ఇష్టం. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, ఇంటి పరిశుభ్రతే దానికి అందాన్ని చేకూరుస్తుంది. అయితే, ఇంటిని శుభ్రపరిచే విషయంలో మనము నిర్లక్ష్యం వహించే ముఖ్యమైన ప్రాంతాలు కొన్ని ఉన్నాయి.1ఈ వ్యాసం ద్వారా అటువంటి కొన్ని ప్రదేశాలను గురించి మనం మాట్లాడుకుందాము. ఇటువంటి ప్రదేశాలను శుభ్రపరిచుకునేందుకు ఉపయోగపడే కొన్ని సులభమైన చిట్కాలను మీకు తెలియజేస్తున్నాం. ఇది చదివి మీ ఇంటిని పరిశుభ్రత స్థాయిని ఇంకొక మెట్టు పైకి తీసుకుని వెళ్ళవచ్చు.

ఎలక్ట్రానిక్ పరికరాలు:నేటి ప్రపంచంలో, మనమంతా ఎన్నో ఎలక్ట్రానిక్ పరికరాలకు యజమానులం. వాటి ఉపరితలాలు ఫోన్ కి మల్లే స్పర్శకు స్పందించేవి కావచ్చు లేదా కీబోర్డ్ వలే భౌతికమైనవి కావచ్చు. ఏదేమైనా, వీరిని తరచూ కుటుంబ సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా పంచుకుని వాడుకునే అవకాశం ఉంది.అటువంటి పరిస్థితిలో, ప్రతి వారం వాటి ఉపరితలాన్ని డిసిన్ఫెక్టెంట్ ను ఉపయోగించి శుభ్రంగా తుడవడం మంచిది. ఇలా చేస్తే ఒక కుటుంబ సభ్యుడు నుండి మరొక కుటుంబ సభ్యునికి సూక్ష్మక్రిములు బదిలీ కావు.తలుపు హ్యాండిల్స్:

ఏన ఇంట్లో మన కుటుంబ సభ్యులందరూ తరచుగా తాకే ప్రదేశాలలో తలుపు హ్యాండిల్స్ ముఖ్యమైనవి. కనుక ఇవి సూక్ష్మక్రిములకు నెలవుగా మారతాయి. ఇంటి లోపల జరిగే చాలా వరకు బ్యాక్టీరియా వ్యాప్తికి, తలుపు హ్యాండిళ్లే కారణమని వైద్యులు కూడా ధృవీకరించారు.అందువల్ల, ప్రతి మూడు లేదా నాలుగు రోజులకు ఒకసారి క్రిమిసంహారక ద్రావణంతో తలుపు హ్యాండిలను తుడిచివేయడాన్ని ఒక అలవాటుగా మార్చుకోండి. ఇది మీ రిఫ్రిజిరేటర్ యొక్క హ్యాండిల్ కు కూడా వర్తిస్తుంది. ఇంట్లో ఎవరైనా కుటుంబ సభ్యుడు అనారోగ్యంతో ఉన్నట్లయితే, మీరు ఈ ప్రక్రియను ప్రతిరోజు చేపట్టాలి. ఇంట్లో క్రిములు వ్యాప్తిని అరికట్టడానికి, ఇది కీలక పాత్ర పోషిస్తుంది.టెలివిజన్ రిమోట్:ఇంట్లో వేర్వేరు వ్యక్తులు చాలా తరచుగా ఉపయోగించే ఒక అంశం. టెలివిజన్లో ఏదో చూసేటప్పుడు ప్రజల అలవాటు తినడానికి అలవాటు పడటం వలన ఇది జెర్మ్స్ యొక్క నిల్వను చేస్తుంది. రిమోట్ క్లీన్ ఉంచడానికి ఇది ఒక నెల ఒకసారి కనీసం ఒక క్షుణ్ణంగా శుభ్రపరిచే జరుగుతుంది నిర్ధారిస్తుంది ఉండాలి.దీని కొరకు, ముందుగా సర్క్యూట్ దెబ్బతినకుండా నివారించడానికి రిమోట్ లోని బ్యాటరీని తొలగించాలి. ఒక మృదువైన వస్త్రము మీద, కొన్ని చుక్కల క్లీనింగ్ ద్రావణాన్ని చల్లండి. దానితో మొత్తం రిమోట్ ను తుడవండి. ఇప్పుడు ఒక ఇయర్ బడ్ తీసుకొని దానిపై ఒక చుక్క క్లీనింగ్ ద్రావణాన్ని చల్లి రిమోట్ మూలలను శుభ్రంగా తుడవండి.రిమోట్ మూలల్లో ఇంకా మురికి చిక్కుకుని ఉన్నట్లయితే, ఒక టూత్ పిక్ ను ఉపయోగించి సురక్షితంగా తొలగించండి. మొత్తం రిమోట్ పొడిగా అయినంతవరకు రెండు నిమిషాల పాటు ఆగిన తర్వాత, బ్యాటరీని అందులో వేసి మళ్లీ ఉపయోగించుకోండి.డిష్ వాషర్:ప్రతి ఇతర ఎలక్ట్రానిక్ పరికరం మాదిరిగానే, మీరు డిష్ వాషర్ ను శుభ్రం చేసేటప్పుడు కూడా, హ్యాండిల్ తో మొదలు పెట్టాలి. ఒకసారి దీనిని శుభ్రపరచాక, క్రింద ఉన్న రాక్ ను బయటకు లాగి దానిలో ఒక కప్పు బేకింగ్ సోడాను చల్లండి. ఇప్పుడు ఒక కప్పు డిస్టిల్డ్ వినెగర్ తీసుకొని పైన ఉండే రాక్ లో ఉంచండి.

డిష్ వాషర్ లోని మిగిలిన భాగం ఖాళీగా ఉండేట్టు నిర్ధారించుకోండి. ఇప్పుడు మీ డిష్ వాషర్ ని అన్నింటి కన్నా ఎక్కువ సమయం తిరిగే మోడ్ లి పెట్టి నడపండి. ఇలా చేస్తే, మీ డిష్ వాషర్ శుభ్రంగా, మంచి వాసనతో మరియు ప్రకాశవంతంగా మారుతుంది. ప్రతి రెండు లేదా మూడు వారాలకు ఒకసారి ఇలా చేస్తూ ఉండండి.పాత్రలను శుభ్రం చేసేందుకు వాడే స్పాంజులు:మీ పాత్రలను సమర్ధవంతంగా శుభ్రపరచాలంటే, మీరు శుభ్రమైన స్పాంజులను ఉపయోగించడమే కాక, వాటిపై ఎటువంటి ఇన్ఫెక్షన్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మన పాత్రలను అది సక్రమంగా శుభ్రపరుస్తుంది. దీని కొరకు, మీ శుభ్రపరిచే స్పాంజిని నీటిలో ముంచి తరువాత మైక్రోవేవ్లో నేరుగా ఉంచాలి.మైక్రోవేవ్ ను ఫుల్ పవర్ లో రెండు నిమిషాల పాటు ఉంచండి. ఇలా చేస్తే స్పాంజు యొక్క రంధ్రాల్లి దాక్కున్న క్రిములలోని 99% తొలగింపబడతాయి. ముందు జాగ్రత్త చర్యగా, మీరు మైక్రోవేవ్ నుండి స్పాంజిని తొలగించడానికి ప్రయత్నించే ముందే, అది పూర్తిగా చల్లారిందో లేదో నిర్ధారించుకోండి.ాయిలెట్ వెలుపలి ఉపరితలంటాయిలెట్ ను శుభ్రం చేయడం అనేది చాలామంది దినచర్యలో సాధారణమైన భాగం. కొంతమంది .మాత్రం వారానికి ఒకసారి ఈ పని చేస్తారు. అయితే, వారు టాయిలెట్ వెలుపలి ఉపరితల శుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తారు.టాయిలెట్ లోపల వలే వెలుపల భాగం కూడా మురికి పడుతుందని గ్రహించండి. అటువంటి పరిస్థితిలో, టాయిలెట్ ను శుభ్రపరిచేటప్పుడు, కేవలం సీటును మాత్రమే కాక, మూత, ట్యాంక్, స్టాండ్ దిగువన మరియు ఇతర ఉపరితల ప్రాంతాలను శుభ్రపరచుకోవాలి. ఇలా మీరు టాయిలెట్ ను కడిగిన ప్రతిసారీ చేయాలి.అంతేకాక, ఫ్లష్ హ్యాండిల్ ను డిసిన్ఫెక్టెంట్ తో శుభ్రపరచాలి, ఎందుకంటే, అందరూ తమ చేతులతో దానిని పట్టుకుంటారు. మీ టాయిలెట్ లో సూక్ష్మక్రిములు పెరుకోకుండా ఉండాలంటే ఫ్లష్ చేసే ముందు టాయిలెట్ మూతను కిందికి దించడం అలవాటు చేసుకోండి.దీని వలన సూక్ష్మజీవులు గాలిలో కలవవు ఒకవేళ అలా చేయనట్లైతే సూక్ష్మక్రిములు గాలి ద్వారా టాయిలెట్ మొత్తం వ్యాపిస్తాయి. తద్వారా అనేక వ్యాధుల వ్యాప్తి చెందుతాయి.స్విచ్ బోర్డ్ లు:తలుపు హ్యాండిళ్ల లాగానే, ఇంట్లో మనం ఇతర వస్తువులను కూడా తరచుగా తాకుతూ ఉంటాం.ఒకరి చేతి నుండి ఇంకొకరికి చేతులకు క్రిములు తరచుగా ఇక్కడి నుండే బదిలీ అవుతుంటాయి. కనుక ఇంట్లో ఉండే ప్రతి స్విచ్ బోర్డ్ ను, శుభ్రపరచడానికి డిసిన్ఫెక్టెంట్ ద్రావణాన్ని వారానికి ఒకసారి అయినా ఉపయోగించవలసిన కనీస అవసరం ఉంది.సింకులు:ప్రతిరోజూ మనము సింక్ లో ఆహార వ్యర్థాలను

# మీరు మెచ్చే, మీకెంతగానో పనికొచ్చే ఏడు వంటింటి చిట్కాలు!



ప్రతి ఇంటిలో, వంటగది చాలా ప్రాధాన్యత కలిగి ఉన్న ప్రదేశం. మనలో చాలామంది వంటగది యొక్క ప్రాముఖ్యతను సరిగా అర్థం చేసుకోలేరు. ఈ ప్రదేశంలోనే మన ఇంటిల్లిపాదికి మరియు అతిథులకు ఆహారం తయారు చేస్తాము. ఎందుకంటే ఆహార పదార్థాలను తయారు చేయడం చాలా పవిత్రమైన పనిగా మన పురాతన గ్రంథములు తెలియజేస్తున్నందున,ఈ ప్రదేశం పవిత్రమైనదిగా భావించబడుతుంది. కొన్ని సులువైన చిట్కాలతో, మీరు వంటగదిలో చేసే పనిని ఆనందించవచ్చు.వంటగదిని ఒక ఆహార తయారీ యూనిట్ తో పోల్చవచ్చు, ఎందుకంటే, ఇక్కడే ప్రపంచంలోని అన్ని రకాల నోరూరించే వంటకాలను తయారు చేయడానికి అవసరమైన అన్ని రకాల క్లిష్టమైన పరికరాలని ఉపయోగిస్తాము. ఇది నాలుకను రుచితో, కడుపును ఆకలి తీర్చడంతో సంతృప్తి పరుస్తుంది. వంటగదిలో చాలా పని ఉంటుంది మరియు వాటిలో ఆ పనిని ఒక పద్ధతిలో, ఒకదాని తరువాత ఒక అడుగు క్రమంలో పూర్తి చేసుకుంటూ, ఖచ్చితమైన నియమాలు పాటించి చేయాలి. అందువల్ల, ఈ పనిని సులభతరం చేయడానికి ఎన్నో చిట్కాలు ఉన్నాయి. వీటిని పాటించి, మీ పనిని సులభంగా మార్చుకోవడమే కాక, మీ సమయాన్ని కూడా ఆదా చేసుకోవచ్చు. ఈ వ్యాసం ద్వారా మీకు ఏడు వంటగది చిట్కాలను తెలియజేస్తున్నాం. వీటిని పాటించి మీ శ్రమ మరియు సమయాన్ని పొదుపుగా వాడుకోండ1. మీరు వండబోయే గుడ్లు తాజాగా ఉన్నాయా లేదా కుళ్ళిపోయాయా తెలుసుకోవాలనుకుంటున్నారా!: 1. మీరు వండబోయే గుడ్లు తాజాగా ఉన్నాయా లేదా కుళ్ళిపోయాయా తెలుసుకోవాలనుకుంటున్నారా!:మీరు గుడ్లను ఇష్టపడతారా? ఖచ్చితంగా అవును అయినా, అవి ఎక్కువ రోజులు నిల్వ ఉండే ఆహారం కానందున, మొత్తం స్టాక్ నుండి కుళ్ళిన గుడ్లు గుర్తించడం చాలా కష్టమైన పని. ఏవి కుళ్లినవో తెలుసుకోవడానికి, వాసన చూడడమో లేదా పగులగొట్టడమో చేయలేరు. అయితే కుళ్ళిన కోడిగుడ్డును గుర్తించడానికి ఒక సులువైన ఉపాయం మా వద్ద ఉంది. ప్రతి గుడ్డును ఒక గ్లాసుడు నీటిలో వేయండి. పైకి పూర్తిగా తేలుతున్న గుడ్డు కుళ్ళిపోయినదిగా పరిగణించాలి. వీటిని పారేయండి. సగం మునిగిన గుడ్లను వెంటనే వినియోగించాలి మరియు పూర్తిగా మునిగిన గుడ్లను తాజావిగా మరియు తినడానికి సురక్షితమైనవిగా పరిగణించవచ్చు.2. కూరగాయలను ఎక్కువ రోజులు తాజాగా ఉంచాలనుకుంటున్నారా?2. కూరగాయలను ఎక్కువ రోజులు తాజాగా ఉంచాలనుకుంటున్నారా?కూరగాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచడానికి మన వద్ద రిఫ్రిజిరేటర్ల వంటి సాంకేతిక పరిజ్ఞానం ఉంది. అయినప్పటికీ, విద్యుత్ కోతల మూలంగా ఫ్రిజ్ లోపల పెట్టిన వస్తువులకు అవసరమైన తేమ మరియు చల్లదనం దొరక్కపోవడం వల్ల పాడైపోతాయి. ఇప్పుడు మేము చెప్పబోయే చిట్కా వలన మీ కూరగాయలు పాడవకుండా నిల్వ ఉంటాయి. కనుక, మీ డబ్బులు ఆదా అవుతాయి.ఫ్రిజ్ లో సహజంగా కూరగాయాలను



తాజాగా ఉంచడానికి తేమ స్థాయి అధికంగా ఉంటుంది. తేమ మరీ అధికం అయినా కూడ కూరగాయలు కుళ్ళిపోవచ్చు. కూరగాయల ట్రే కింది భాగంలో న్యూస్ పేపర్ లేదా టిష్యూ పేపర్ పరచడం వలన అదనపు తేమను పీల్చేస్తాయి. పేపర్ ను కొన్నాళ్ళకు ఒకసారి మార్చవలసి ఉంటుంది.3. ఉప్పు తడిచిపోవడాన్ని అడ్డుకోవడం ఎలా?3. ఉప్పు తడిచిపోవడాన్ని అడ్డుకోవడం ఎలా?ఇది ప్రతి ఇంటిలోనూ కనిపించే అత్యంత సాధారణ సమస్య – ఉప్పు తడిచిపోవడం! వాతావరణంలో ఎక్కువగా తేమ ఉన్నప్పుడు, ఉప్పు సముద్రం లేదా నీటి వనరుల సమీపంలో ఉన్నప్పుడు లేదా వర్షకాల సమయంలో, ఈ సమస్యను ఎక్కువగా గమనించవచ్చు.ఏ ఆహారపదార్ధాన్ని తయారు చేయాలన్నా, ఉప్పు అందులో మనం వేసే అతి ముఖ్యమైన పదార్ధం. సమయం



గడిచే కొద్దీ, ఏ డబ్బాలో వేసినా కూడా ఉప్పు ముద్ద అయిపోతుంది. దీనికి కారణం ఉప్పు యొక్క రసాయన ధర్మాలు. మీరు ఉప్పు డబ్బాలో కొంచెం బియ్యం వేస్తే, అది అదనపు తేమను గ్రహించి, ముద్ద కాకుండా నిరోధిస్తుంద4. మాడిపోయిన కూరను ఎలా సరిచేయాలి?. మాడిపోయిన కూరను ఎలా సరిచేయాలి?మీరు మంటను తక్కువ చేయడం మర్చిపోయారా? అందువలన కూర మాడిపోయిందా? ఇది సర్వసాధారణంగా ప్రతి ఇంట్లో జరిగే విషయమే! మాడిన వాసన కారణంగా మీకు చికాకు కలుగవచ్చు. కోపంతో దానిని పారేయాల్సిన అవసరం లేదు! మాడిన గ్రేవీలో ఒక టీ స్పూన్ పీనట్ బటర్ వేస్తే సరి! మాడిన వాసన చిటికెలో మాయం అయిపోతుంది. మీ ప్రియమైన వారికి వడ్డించడానికి దీనినే ఉపయోగించవచ్చు పైగా,వారికి కూర మాడినట్టు తెలిసే అవకాశమే లేదు.5. ఆహారపదార్థాలను నిలువ చేసే డబ్బాలలో వాసనను వదిలించుకోవటం ఎలా?5. ఆహారపదార్థాలను నిలువ చేసే డబ్బాలలో వాసనను వదిలించుకోవటం ఎలా?ఇతర పదార్థాలను నిల్వ ఉంచడానికి ఉపయోగించైనా డబ్బాలను మనం అప్పుడప్పుడు ఆహారాన్ని లేదా ధాన్యాన్ని నిల్వ చేయడానికి కొన్నికొన్నిసార్ల మరలా ఉపయోగిస్తాము. ఇలా ఉపయోగించిన డబ్బాలను ఉపయోగించడం వలన డబ్బులు ఆదా చేయవచ్చు.



# ‘జై షా పాకిస్తాన్ వెళ్లడమేంటి?.. దాయాదుల మ్యాచ్ అక్కడే’




ఆసియా కప్ 2023 నిర్వహణపై ఒక స్పష్టత వచ్చింది. పీసీబీ చైర్మన్ జకా అష్రఫ్, బీసీసీఐ సెక్రటరీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధ్యక్షుడు జై షా..సోమవారం భేటీ కావడం ఆసక్తి కలిగించింది. ఈ నేపథ్యంలోనే ఆసియా కప్ హైబ్రీడ్ మోడల్‌కు తాను అంగీకరించినట్లు జకా అష్రఫ్ మీడియాకు వెల్లడించాడు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 17 వరకు జరగనున్న ఆసియా కప్‌లో శ్రీలంకలో తొమ్మిది మ్యాచ్‌లు, పాకిస్తాన్‌లో నాలుగు మ్యాచ్‌లు షెడ్యూల్ చేశారు.మ్యాచ్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ శుక్రవారం విడుదలయ్యే అవకాశముంది. భారత్ తమ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడనుంది. ఈ విషయం పక్కనబెడితే పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడేందుకు టీమిండియా త్వరలో వెళ్లనుందని.. ముందస్తుగా బీసీసీఐ సెక్రటరీ జై షా పాక్‌కు వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తారంటూ వార్తలు వచ్చాయి. కాగా ఈ వార్తల్లో నిజం లేదని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు.పీటీఐతో మాట్లాడిన ఆయన.. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కు శ్రీలంకలోని డంబుల్లా స్టేడియం వేదిక కానుందని పేర్కొన్నారు. “బీసీసీఐ కార్యదర్శి జై షా, పీసీబీ ప్రతినిధి జాకా అష్రఫ్ సమావేశం తర్వాత ఆసియా కప్ పై స్పష్టత వచ్చింది. మా కార్యదర్శి జై షా, పీసీబీ చైర్మన్ జాకా అష్రఫ్ ను కలిశారు. ఆసియా కప్ షెడ్యూల్ ఖరారైంది. పాకిస్థాన్ లో నాలుగు లీగ్ మ్యాచ్ లు జరుగుతాయి. ఆ తర్వాత 9 మ్యాచ్ లు శ్రీలంకలో జరుగుతాయి. అందులో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ కూడా ఉంటుంది. ఒకవేళ ఈ రెండు టీమ్స్ ఫైనల్లో తలపడితే ఆ మ్యాచ్ కూడా శ్రీలంకలోనే జరుగుతుంది” అని అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు.ఇండియన్ టీమ్ పాకిస్థాన్ రాబోతోందన్న మీడియా వార్తలను ఆయన ఖండించారు. భారత జట్టే కాదు.. చర్చల కోసం జై షా కూడా పాకిస్థాన్ వెళ్లడం లేదని అరుణ్ ధుమాల్ తేల్చి చెప్పాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్ జట్టు తమ స్వదేశంలో నేపాల్ తో మాత్రమే ఆడనుంది. ఈ మ్యాచ్ కాకుండా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్.. బంగ్లాదేశ్, శ్రీలంక.. శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్ మధ్య కూడా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఉపఖండంలో 2016 తర్వాత జరుగుతున్న తొలి ఆసియా కప్ ఇదే. ఆ ఏడాది బంగ్లాదేశ్ ఆతిథ్యమివ్వగా.. తర్వాత 2018, 2022లలో యూఏఈలో జరిగింది.

# విండీస్‌తో టెస్టు సిరీస్.. 21 ఏళ్ల జైత్రయాత్రను భారత్ కొనసాగించేనా..?



దాదాపు నాలుగేళ్ల తర్వాత విండీస్ - భారత్ జట్ల మధ్య టెస్టు సిరీస్‌కు రంగం సిద్ధమైంది. చివరిసారిగా 2019లో విండీస్ పర్యటనకు టీమ్ఇండియా వెళ్లింది.గతేడాది భారత్‌కు విండీస్ వచ్చినా టెస్టు సిరీస్ ఆడలేదు. రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమ్ఇండియా (ంవజీఎ ఎనిటతిజీ) ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. అయితే, గత 21 ఏళ్ల కాలంలో ఇరు దేశాల మధ్య ఎనిమిది సిరీస్‌లు జరిగాయి. అన్నింటినీ టీమ్ఇండియానే గెలుచుకోవడం గమనార్హం. చివరిసారిగా భారత్‌పై వెస్టిండీస్ 2001/2002 సీజన్‌లో టెస్టు సిరీస్‌ను సొంతం చేసుకుంది. అప్పటి నుంచి ఒక్కసారి కూడా విండీస్ గెలవలేకపోయింది.ఇప్పటి వరకు ఇరు జట్లూ 98 టెస్టుల్లో తలపడగా విజయాల్లో భారత్ (22) కంటే విండీస్ (30) ఆధిపత్యంలో ఉంది. ఇక కరేబియన్ మైదానంలో 51 మ్యాచుల్లో ఆడగా.. విండీస్ 16 విజయాలు, భారత్ 9 విజయాలను నమోదు చేసింది. మరో 26 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. సిరీస్‌ల గణంకాల ప్రకారం.. విండీస్-భారత్ జట్ల మధ్య 24 టెస్టు సిరీస్‌లు జరిగాయి. ఇందులో 12 సిరీస్‌లను వెస్టిండీస్ సొంతం చేసుకోగా.. భారత్ 10 సిరీస్‌లను గెలుచుకుంది. మరో రెండు డ్రాగా ముగిశాయి. 2000వ సంవత్సరం ముందు వరకు విండీస్ ఆధిపత్యం ప్రపంచానికి తెలిసిందే. ఆ సమయంలో ఆ జట్టుపై విజయం సాధించడమంటే మాటలు కాదు. అయినా భారత్ రెండుసార్లు సిరీస్‌ను సొంతం చేసుకుంది. కానీ, 2002/2003 సీజన్ నుంచి విండీస్‌తో ఆడిన అన్ని సిరీస్‌లను భారత్ గెలుచుకుంది.ట్రినిడాడ్ అండ్ టుబాగో వేదికలో జరిగిన మ్యాచ్ (2016) డ్రాగా ముగిసింది. అదీ వర్షం కారణంగా మ్యాచ్ ఫలితం డ్రాకు దారితీసింది. నాలుగు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-0 తేడాతో గెలుచుకుంది.హైదరాబాద్ వేదికగా 2018లో జరిగిన మ్యాచ్‌లో విండీస్‌పై టీమ్ఇండియా 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.రాజ్‌కోట్‌లో (2018) జరిగిన మ్యాచ్‌లోనూ భారత్‌దే విజయం. విండీస్‌పై ఏకంగా ఇన్నింగ్స్ 272 పరుగుల భారీ తేడాతో గెలవడం విశేషం.భారత్ - విండీస్ మధ్య (2019) జమైకా వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 257 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఇదే ఏడాది (2019) అంటిగ్వా మైదానంలో జరిగిన మ్యాచ్‌లోనూ విండీస్‌పై భారత్ 318 పరుగుల భారీ తేడాతో గెలిచింది.అత్యధిక పరుగుల వీరులువిండీస్ - భారత్ జట్ల మధ్య జరిగిన టెస్టు సిరీసుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కావడం విశేషం. మొత్తం 27 మ్యాచుల్లోని 48 ఇన్నింగ్స్‌ల్లో 65.45 సగటుతో 2,749 పరుగులు చేశాడు.గావస్కర్ తర్వాత క్లైవ్‌లాయిడ్ 28 టెస్టుల్లో 44 ఇన్నింగ్స్‌ల్లో 2,344 పరుగులు చేశాడు. అతడి సగటు 58.60.శివ్‌నారాయణ్ చంద్రపాల్ కూడా భారత్‌పై మంచి ఇన్నింగ్స్‌లే ఆడాడు. మొత్తం 25 టెస్టుల్లో 44 ఇన్నింగ్స్‌ల్లో 63.85 సగటుతో 2,171 పరుగులు చేశాడు.ప్రస్తుత భారత క్రికెట్ కోచ్ రాహుల్ ద్రవిడ్ గతంలో విండీస్‌పైనా అద్భుత ప్రదర్శన ఇచ్చాడు. 23 టెస్టుల్లోని 38 ఇన్నింగ్స్‌ల్లో 63.80 సగటుతో 1,978 పరుగులు సాధించాడు.డేంజరస్ బ్యాటర్ వివియన్ రిచర్డ్స్ కూడా టెస్టుల్లోనూ అదరగొట్టాడు. భారత్‌పై 28 టెస్టుల్లో 41 ఇన్నింగ్స్‌ల్లో 50.71 సగటుతో 1,927 పరుగులు చేశాడు.అత్యధిక వికెట్ల వీరులుభారత దిగ్గజం కపిల్ దేవ్ 25 మ్యాచుల్లో 89 వికెట్లు పడగొట్టాడు.విండీస్ మాజీ పేసర్ మాల్కమ్ మార్షల్ 17 మ్యాచుల్లోనే 76 వికెట్లు తీసి భారత్‌ను బెంబేలెత్తించాడు.టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే కూడా విండీస్‌పై భారీగానే వికెట్లు తీశాడు. కేవలం 17 మ్యాచుల్లోనే 74 వికెట్లు పడగొట్టాడు.భారత బౌలర్ ఎస్ వెంకట్రాఘవన్ 23 మ్యాచుల్లో 68 వికెట్లు తీశాడు.విండీస్ ఆండీ రాబర్ట్స్ 14 మ్యాచుల్లో 67 వికెట్లు పడగొట్టాడు.

# ఇప్పటికీ మా అమ్మ నా గురించి అలా అనుకోవడం లేదు: ద్రవిడ్

రెండేళ్ల కిందట ఓ యాప్ ప్రచారం కోసం టీమ్ఇండియా కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిన యాడ్ గుర్తుంది కదా.. ‘నేను ఇందిరానగర్ గూండా’ అంటూ ఆ యాడ్‌లో రాహుల్ అందరినీ భయపెడతాడు.ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ద్రవిడ్ ఇలాంటి యాడ్ చేస్తాడని ఎవరూ ఊహించలేదు. తాజాగా విండీస్ పర్యటనలో ఉన్న ద్రవిడ్ అప్పటి ప్రచార చిత్రంపై స్పందించాడు. అభిమానులు, ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన వచ్చిందని, తన తల్లి మాత్రం ఇప్పటికి తాను అలా చేయడం నమ్మలేదని ద్రవిడ్ తెలిపాడు.”అలాంటి యాడ్ చేసిన తర్వాత నన్ను చూసే విధానం మారింది. నేను ఎప్పుడు భగ్గుమంటానో అని ఆలోచిస్తున్నారు. అయితే.. ఆ యాడ్ పట్ల స్పందన బాగా వచ్చింది. అభిమానులు సానుకూలంగానే స్వీకరించారు. కానీ, మా అమ్మకు ఇంకా నమ్మకం కుదరలేదు. నేను గ్లాస్‌ను పగలకొడతానని ఇప్పటికీ నమ్మలేదు. ‘నువ్వు అలా ఆలోచిస్తున్నావా..?’ అని నాతో అంది. నేను ఇప్పటి వరకు చేసిన యాడ్స్‌లో ఇబ్బంది కలిగించింది ఇదొకటి. ముంబయి వీధుల్లో అలా చేయాల్సి వచ్చింది. ఇది యాడ్ అయినప్పటికీ మన చుట్టూ ప్రజలు ఉన్నారు.

# అర్జున్ టెండూల్కర్‌కు గోల్డెన్ చాన్స్



దేవధర్ ట్రోఫీ ఇంటర్ జోనల్ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే సౌత్ జోన్ జట్టును ప్రకటించారు. సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్‌కు మంచి గోల్డెన్ చాన్స్ లభించింది.దేవధర్ ట్రోఫీలో భాగంగా అర్జున్ సౌత్ జోన్ జట్టులోకి ఎంపికయ్యాడు. దేశవాళీ క్రికెట్‌లో అర్జున్ గోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.ఇక 15 మంది సభ్యులతో కూడిన సౌత్ జోన్ జట్టులో హైదరాబాద్‌కు చెందిన రోహిత్ రాయుడు, ఆంధ్ర క్రికెటర్ రికీ భుయ్‌లకు స్థానం లభించింది. మయాంక్ అగర్వాల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. దేవధర్ ట్రోఫీ ఈనెల 24 నుంచి ఆగస్టు 3 వరకు పుదుచ్చేరిలో జరుగుతుంది.సౌత్ జోన్ జట్టు: మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), రోహన్ కున్నుమ్మల్ (వైస్ కెప్టెన్), ఎన్ జగదీషన్ (వికెట్ కీపర్), రోహిత్ రాయుడు, కెబి అరుణ్ కార్తీక్, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, వి కావరప్ప, వి విక్షక్ వి, మోహిత్ రెడ్కర్, సిజోమోన్ జోసెఫ్, అర్జున్ టెండూల్కర్, సాయి కిషోర్.

# 46వసారి సెమీస్‌లో.. ఫెదరర్ రికార్డు సమం




పురుషుల సింగిల్స్ విభాగంలో డిఫెండింగ్ చాంపియన్ జొకోవిచ్ (సెర్బియా) 12వసారి వింబుల్డన్ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరాడు. క్వార్టర్ ఫైనల్లో జొకోవిచ్ 4-6, 6-1, 6-4, 6-3తో ఏడో సీడ్ రుబ్లెవ్ (రష్యా)పై గెలిచాడు.పురుషుల గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో 46వసారి జోకొవిచ్ సెమీస్ చేరడం విశేషం. ఈ క్రమంలో అతడు స్విస్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ రికార్డును సమం చేశాడు. ఇప్పటికే వరుసగా నాలుగు వింబుల్డన్ టైటిల్స్ గెలిచిన జొకోవిచ్ మరో టైటిల్ కు చేరవవుతున్నాడు. ప్రస్తుతం జోకొవిచ్ ఖాతాలో ఏడు వింబుల్డన్ టైటిల్స్ ఉండగా మరొక్కటి గెలిస్తే 8వ టైటిల్ తో ఫెదరర్ సరసన నిలుస్తాడు.ఇక టెన్నిస్‌లో 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన జొకోవిచ్ పురుషుల విభాగంలో అత్యధిక టైటిల్స్ సాధించిన ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఈ మధ్యే అతడు ఫ్రెంఢ్ ఓపెన్ కూడా గెలిచిన విషయం తెలిసిందే. ఈ టైటిల్‌తో అతడు రఫేల్ నాదల్‌ను వెనక్కి నెట్టాడు. ఫెదరర్ ఖాతాలో మొత్తం 20 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ ఉన్నాయి. ఒకవేళ? జొకోవిచ్ వింబుల్డన్ గెలిస్తే 24వ టైటిల్స్‌తో ఎవరికి అందనంత ఎత్తులో నిలుస్తాడు.జొకోవిచ్ శుక్రవారం అతడు సిన్నర్ తో సెమీఫైనల్లో తలపడనున్నాడు. ఇప్పటికే ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన జోకొవిచ్.. వింబుల్డన్, యూఎస్ ఓపెన్ కూడా గెలిచి 1969లోరాడ్ లేవర్ తర్వాత తొలి కేలండర్ ఇయర్ గ్రాండ్ స్లామ్ పూర్తి చేయాలని భావిస్తున్నాడు.

# జై షాను కలిసిన పీసీబీ చైర్మన్.. ఆసియా కప్‌కు గ్రీన్ సిగ్నల్

ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 17 వరకు ఆసియా కప్ 2023 జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లను ఆసియా క్రికెట్ కౌన్సిల్ పర్యవేక్షిస్తోంది.ఈసారి ఆసియా కప్ హైబ్రీడ్ మోడల్‌లో జరగనుంది. శ్రీలంక, పాకిస్తాన్‌లు ఆసియా కప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇందులో నాలుగు మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో.. మరో తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలో జరగనున్నాయి.ఇటీవలే పీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన జకా అష్రఫ్.. ఆసియా కప్ హైబ్రీడ్ మోడల్‌ను వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. అయితే మళ్లీ ఒక మెట్టు దిగిన జకా అష్రఫ్ తాను అలా



అనలేదని.. ఆసియాకప్ టోర్నీని పాకిస్తాన్‌లో నిర్వహించి ఉంటే బాగుండేదని మాత్రమే అన్నట్లుగా పేర్కొన్నాడు. అయితే ఆసియా కప్ షెడ్యూల్ ఇప్పటివరకు విడుదల కాకపోవడానికి పీసీబీనే పరోక్ష కారణం. హైబ్రీడ్ వెూడల్‌ను ఒకసారి ఒప్పుకోవడం.. మరోసారి తిరస్కరించడం.. వరల్డ్‌కప్‌తో ముడిపెట్టడంతో అసలు ఆసియా కప్ జరుగుతుందా అన్న అనుమానం కలిగింది.తాజాగా పీసీబీ చైర్మన్ జకా అష్రఫ్.. ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధ్యక్షుడు జై షాతో భేటి అయ్యాడు. సోమవారం రాత్రి ఇద్దరు దుబాయ్‌లో కలుసుకొని ఆసియా కప్ గురించి మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. ఆసియా కప్‌ను హైబ్రీడ్ మోడ్‌లో నిర్వహించడంపై తమకు అభ్యంతరం లేదని స్వయంగా పీసీబీ చైర్మన్ జకా అష్రఫ్ జైషాకు వెల్లడించారు. దీంతో ఆసియా కప్ నిర్వహణకు మార్గం సుగమమైంది. ఈ శుక్రవారం ఆసియా కప్ 2023 పూర్తి షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది.ఇదే విషయమై పీసీబీ చీఫ్ మాట్లాడుతూ.. “జై షాతో మీటింగ్ మంచి ఆరంభం. ఆసియా కప్ హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహించడం మాకు ఓకే. ఇక రానున్న కాలంలో భారత్-పాకిస్తాన్ క్రికెట్ మైత్రి బంధం బలపడే అవకాశముంది. రిలేషన్స్‌ను పెంచుకుంటూ ముందుకు సాగుతాం” అంటూ తెలిపాడు.





# ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ క్రూరమైన యుద్ధనీతి




జోకర్ ఫేం జాక్విన్ ఫోనిక్స్ - గ్లాడియేటర్ దర్శకుడు రిడ్లీ స్కాట్ కాంబినేషన్ సినిమా అనగానే ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్లో ఒకటే ఉత్కంఠ నెలకొంది. ఆ ఇద్దరూ ఆస్కార్ గ్రహీతలు. సంచలనాలు సృష్టించిన సినిమా లతో అనుబంధం కలిగి ఉన్న దిగ్గజాలు. ఇప్పుడు ఈ ఇరువురి కలయిక లో వస్తున్న నేపోలియన్ సంచలనాల కు సిద్ధమవుతోంది.సోని పిక్చర్స్ -ఆపిల్ ఎ+ సంయుక్తంగా నిర్మించిన 'నెపోలియన్' ట్రైలర్ ను తాజాగా ఆవిష్కరించాయి. ఈ సినిమా కథాంశం చరిత్ర నిజజీవిత కథ ఆధారంగా ఎంపిక చేసుకున్నది. 1793 కాలం ఫ్రాన్స్ లో నెపోలియన్ పాలకుడి గా మారాక అతడి ప్రయాణం గురించిన కథతో ఈ సినిమా రూపొందింది. ఇది ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ బోనపార్టే అసాధారణమైన జీవితాన్ని తెరపరిచిన చిత్రం. ఈ చిత్రం ఈ సీజన్ లోనే 'గ్రాండ్ యాక్షన్ ఎపిక్'గా ప్రచారంలో ఉంది. నెపోలియన్ ట్రైలర్ ఆద్యంతం భారీ విజువల్స్ కి నటీనటులు అందించిన ప్రదర్శనల కు వీక్షకుల నుండి అసాధారణమైన సమీక్షల ను అందుకుంది. నెపోలియన్ ట్రైలర్ గురించి లోతుగా వెళితే... ట్రైలర్ 1793లో ఫ్రాన్స్ లో ప్రారంభమవుతుంది. రాజ్యం పై పాలన వైపు నెపోలియన్ ప్రయాణం నుండి జోసెఫిన్ తో అతని గందరగోళ సంబంధం వరకు అనేక అంశాలను ట్రైలర్ టచ్ చేసింది.చక్రవర్తిగా మరిన్ని అదనపు బాధ్యతలను అప్పగించాక నెపోలియన్ నిరంకుశుడిగా మారి ఎలాంటి విధ్వంశం సృష్టించాడో సినిమా లో చూపించారు. ట్రైలర్ లో జోక్విన్ ఫీనిక్స్ నిజమైన నెపోలియన్ ని తలపించాడు. "నేను గొప్పతనాన్ని పొందాలనుకుంటున్నాను. కానీ అధికారం లో ఉన్నవారు నన్ను కత్తిలా మాత్రమే చూస్తారు" అనే నేపోలియన్ డైలాగ్ ని జాక్విన్ ఫోనిక్స్ పలికిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. నెపోలియన్ జోసెఫిన్ ని (వెనెస్సా కిర్బీ పోషించిన) అతడు ఎలా కలుస్తాడో కూడా ఈ చిత్రం లో ఆవిష్కరిస్తుండడం ఆసక్తికరం. బోనపార్టే తన నిజమైన ప్రేమికురాలు జోసెఫిన్ తో సంబంధం సహా అధికారం కోసం కనికరం లేని క్రూరుడిగా మారే తీరును ట్రైలర్ ఆవిష్కరించింది. ఇప్పటివరకు ప్రజల కు తెలిసిన కొన్ని అత్యంత శక్తివంతమైన ఆచరణాత్మక యుద్ధ సన్నివేశాల కు పూర్తి భిన్నంగా నేపోలియన్ దూరదృష్టితో కూడిన సైనిక రాజకీయ వ్యూహాల ను ఈ సినిమా లో వీక్షించేందుకు వీలుందని ట్రైలర్ ని బట్టి అర్థమవుతోంది.గ్లాడియేటర్ దర్శకుడు రిడ్లీ స్కాట్ దర్శకత్వం వహించిన నెపోలియన్ చలనచిత్రం దృశ్యపరంగా నేపోలియన్ బోనపార్టే ఆకర్షణీయమైన ఎదుగుదల పతనాలను తెర పై ఆవిష్కరించనుంది. ఈ చిత్రం లో రారాజు దూరదృష్టితో కూడిన సైనిక వ్యూహాలు రాజకీయ విన్యాసాల ను ప్రదర్శిస్తుంది. 22 నవంబర్ 2023న విడుదల చేయాలనేది ప్లాన్. నెపోలియన్ తారాగణం లో జోక్విన్ ఫీనిక్స్- వెనెస్సా కిర్బీ - తాహర్ రహీమ్ - జోడీ కమర్- ఎడ్వర్డ్ ఫిలిప్పొన్నాట్ తదితరులు నటించారు. ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ంజూజూశ్రీవ ఎ+లో ప్రసారం చేయడానికి కూడా అందుబాటు లో ఉంటుంది.

# నిర్మాతల మండలి ఎన్నికలు నామినేషన్ల డెడ్ లైన్

తెలుగు సినిమా నిర్మాతల మండలి ఎన్నికల కు సమయమాసన్నమైంది. తాజాగా అందిన సమాచారం మేరకు ఈసారి కూడా సి.కళ్యాణ్ .. దిల్ రాజు వర్గాల నడుమ రసవత్తర పోరుకు రంగం సిద్ధమవుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో సి.కళ్యాణ్ ప్యానెల్ పై నెగ్గి నిర్మాతల గిల్డ్ అధినాయకుడు దిల్ రాజు ఈసారి కూడా ఆయన పై నెగ్గి తన పంతం నెరవేర్చుకోవాలని పట్టుదలగా ఉన్నట్టు తెలుస్తోంది.నిజానికి కొద్దిమంది యాక్టివ్ నిర్మాతల తో ప్రారంభమైన నిర్మాతల గిల్డ్ నిర్మాతల మండలి పై ఆధిపత్యం చెలాయిస్తోందని మండలి ని గిల్డ్ స్వాధీనం చేసుకుందని విమర్శించేవాళ్లు లేకపోలేదు. ఇప్పుడు తెలుగు చలనచిత్ర పరిశ్రమ నిర్మాతల మండలి ఎన్నికల కు సమయం ఆసన్నమైంది.అలాగే రెండేళ్ల కోసారి మారే నియమం ప్రకారం.. ఈసారి అధ్యక్ష పదవి నిర్మాతల విభాగానికి వెళ్లనుంది. ఇప్పటికే దిల్ రాజు.. సి.కళ్యాణ్ ఎవరికి వారు తమ ప్యానెల్ సభ్యులతో చర్చలు జరిపి 2023-2025 సీజన్ పదవుల కోసూం పోటీకి దిగుతున్నారని కూడా తెలుస్తోంది.జూలై 14 నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించగా.. ఉపసంహరణలు జూలై 21 వరకు గడువును నిర్ణయించారు. జూలై 30వ తేదీన ఓటింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాల ను రిలీజ్ చేస్తారు. ఈ ఎన్నికల్లో కూడా దిల్ రాజు గెలిస్తే టాలీవుడ్ లోని అన్ని శాఖల పైనా ఆధిపత్యం చెలాయించేందుకు నిర్మాతల గిల్డ్ కి అధికారం ఇచ్చినట్టేనని నిర్మాతల్లో టాక్ వినిపిస్తోంది.




# ఈ పొలిటిక్స్ తో కష్టమే 'బ్రో'?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం బ్రో మూవీ తో ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. సాయి తేజ్ ఈ చిత్రం లో మరో కీలక పాత్రలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. సముద్రఖని దర్శకత్వంలో సిద్ధమవుతోన్న ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇంటరెస్టింగ్ కాన్సెప్ట్ తో వస్తోన్న ఈ సినిమాని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఇక సినిమా పై భారీ ఎత్తున బిజినెస్ చేశారు.సుమారు 100 కోట్ల వరకు వ్యాపారం జరిగినట్లు టాక్. అయితే పవన్ కళ్యాణ్ సినిమా లతో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో డిస్టిబ్యూటర్స్ ఎక్కువ టెన్సన్ పడుతున్నారు. తెలంగాణ లో సినిమాకి ఎలాంటి అడ్డంకులు ఉండవు. అయితే టాలీవుడ్ సినిమాలకి అతిపెద్ద మార్కెట్ ఏపీ. అలాగే పవన్ కళ్యాణ్ కి సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా ఏపీ లో మంచి కలెక్షన్స్ ఒకప్పుడు వచ్చేవి.విపరీతమైన ప్రేక్షకాదరణ అక్కడ ఉంటుంది. అయితే ఇప్పుడు ఏపీ లో పవన్ కళ్యాణ్ జనసేన తో రాజకీయ ప్రయాణం చేస్తున్నారు. అందులో ను అధికార పార్టీ వైసీపీ తో కయ్యం పెట్టుకొని వారిని గద్దె దించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. తాజాగా వైసీపీ తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థ మీద పవన్ కళ్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. ఇవి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు వాలంటీర్లకి మంట పుట్టించాయి.దీంతో ఇప్పుడు ఏపీ లో బ్రో సినిమా విషయం లో డిస్టిబ్యూటర్స్ కి కొత్త టెన్షన్ స్టార్ట్ అయ్యింది. గతంలో వకీల్ సాబ్ భీమ్లా నాయక్ సినిమాలకి ప్రభుత్వం అడ్డంకులు సృష్టించింది. ఈ కారణంగా నష్టాలు వచ్చాయని పవన్ కళ్యాణ్ స్వయంగా చెప్పారు. ఇప్పుడు బ్రో సినిమాకి కూడా ప్రభుత్వం ఇబ్బంది పెటదనే గ్యారెంటీ లేదు. ఇదే బయ్యర్లని డిస్టిబ్యూటర్స్ ని టెన్షన్ పెడుతుంది.దీంతో ఏపీ బిజినెస్ విషయం లో నిర్మాతకి కొత్త తలనొప్పి స్టార్ట్ అయినట్లు తెలుస్తోంది. బయ్యర్లు సినిమా ని ప్రదర్శించడానికి చాలా తక్కువ రేట్స్ కోట్ చేస్తున్నారంట. టికెట్ రేట్లు పెంచుకోవడానికి అవకాశం ఇచ్చే ఛాన్స్ చాలా తక్కువ ఉంది. అలాగే ప్రీమియర్ షోలకి పర్మిషన్ ఉండకపోవచ్చు. సినిమాకి మంచి టాక్ వస్తే పర్లేదు. లేదంటే ఇబ్బంది పడటం గ్యారెంటీ అని బయ్యర్లు భావిస్తున్నారంట. ఈ కారణంగా బయ్యర్లు తక్కువ ఆఫర్ చేస్తున్నట్లు టాక్.

# పూజితాని ఎవరు పట్టించుకోరేంటి..!

రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి లవర్ గా నటించిన పూజిత పొన్నాడ ఆ సినిమాతో ఆడియన్స్ దృష్టిలో పడింది. రంగస్థలం కన్నా ముందే ఊపిరి దర్శకుడు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన పూజిత పొన్నాడ చరణ్ సినిమా తర్వాత సోలో హీరోయిన్ ఛాన్స్ లు అందుకుంది.అయితే హీరోయిన్ గా అవకాశం వచ్చింది కదా అని కథల విషయంలో సరైన జాగ్రత్త పడని పూజిత అందుకు తగినట్టుగానే ఫలితాలను అందుకుంది. తెలుగు అమ్మాయిని ఎంకరేజ్ చేయాలని ఎంత అనుకున్నా సరే ఆమె సినిమాల ఎంపిక ఆడియన్స్ ని నిరాశ పరుస్తూ వచ్చింది.ఈమధ్యనే కథ కంచికి మనం ఇంటికి ఓదెల రైల్వే స్టేషన్ ఆకాశ వీధుల్లో రావణాసుర లాంటి సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించిన పూజిత ఇప్పటికీ అవకాశాల వేట కొనసాగిస్తూనే ఉందని చెప్పొచ్చు.ఉప్పెనలో బేబమ్మ లాంటి ఒక్క పాత్ర వస్తే చాలు తన టాలెంట్ ఏంటో చూపించేలా ఉంది పూజిత. కానీ తెలుగు అమ్మాయి అన్న కారణమో లేక ఆల్రెడీ ఫెయిల్యూర్ హీరోయిన్ అనే ముద్ర పడిందనో కానీ పూజిత తో రిస్క్ చేయాలని ఎవరు అనుకోవట్లేదు.ప్రస్తుతం అమ్మడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేస్తున్న హరి హర వీరమల్లు సినిమాలో స్పెషల్ సాంగ్ చేస్తుంది. ఈ సాంగ్ తో అయినా పూజిత ఫేట్ మారుతుందేమో చూడాలి. సినిమాలు వచ్చినా రాకపోయినా పూజిత రెగ్యులర్ ఫోటో షూట్స్ తో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. సినిమాల ఎఫెక్ట్ ఏవి లేకుండా ఆమెను ఫాలో అవుతున్నారు ఆడియన్స్. వారిని అలరించేలా రోజుకొక ఫోటో షూట్ తో దర్శనమిస్తుంది పూజిత.ఈ క్రమంలోనే లేటేస్ట్ గా రెడ్ ఆరెంజ్ కలిస్తే వచ్చే లైట్ రెడ్ కలర్ శారీలో గ్రీన్ కలర్ బ్లౌజ్ తో గ్లామర్ ట్రీట్ అందిస్తుంది అమ్మడు. నడుము అందాలతో తన ఫాలోవర్స్ ని నిద్ర పట్టకుండా చేయాలని ఫిక్స్ అయిన పూజిత శారీ లుక్స్ తో కిరాక్ అనిపిస్తుంది. పూజిత లేటేస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. గ్లామర్ షోకి కూడా తాను సిద్ధం అనేలా అమ్మడు హింట్ ఇస్తున్నా అమ్మడికి సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదని చెప్పొచ్చు.అయితే సినిమాలు లేవు కదా అని అలా ఉండిపోకుండా తన ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని పెంచుకునే ప్రయత్నం చేస్తుంది పూజిత.



# చిరంజీవి సినిమాలో సిద్ధు లేనట్లే..?

'డీజే టిల్లు' సినిమాతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆ చిత్రం విడుదలై చాలా కాలమైనా సోషల్ మీడియాలో ఈ సినిమాలోని డైలాగులు పాటలు ఇంకా ట్రెండ్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆయన గురించి ఓ విషయం చక్కర్లు కొడుతోంది. ఆయన చిరుకు హ్యాండ్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..సిద్ధు జొన్నలగడ్డ.. 'డీజే టిల్లు' చిత్రం హిట్ అవ్వడంతో టాలీవుడ్లో ఆయన పేరుకు ఫుల్ క్రేజ్ వచ్చింది. ఎక్కడా చూసినా డీజే టిల్లు పాటలు డైలాగ్లే మారుమోగిపోతున్నాయి. అయితే ఆయనకు ఆ క్రేజ్ ఏమీ అంత సులువుగా రాలేదు. 'గుంటూరు టాకీస్' చిత్రంతో కాస్త ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఆయన.. ఆ తర్వాత అడపాదడపా చిత్రాలు పాత్రలు చేసుకుంటూ వచ్చారు.అలా ఆ మధ్యలో వచ్చిన 'కృష్ణ అండ్ హీస్ లీలా' 'మా వింతగాథ వినుమా' చిత్రాలు యావరేజ్గా నిలిచాయి. ఆ తర్వాత ఎట్టకేలకు 'డీజే టిల్లు'తో చెప్పలేని క్రేజ్ను దక్కించుకున్నారు సిద్ధు. యూత్లో ఫుల్ ఫాలోయింగ్ను పెంచుకున్నారు.ఈ క్రమంలోనే సిద్ధుకు.. మెగాస్టార్ చిరంజీవి నటించబోతున్న కొత్త సినిమా నుంచి అదిరిపోయే ఆఫర్ వచ్చిందని తెలిసింది. చిరు.. బంగార్రాజు ఫేమ్ దర్శకుడు కళ్యాణ్ కృష్ణతో ఓ సినిమా చేయబోతున్నారు. బంగార్రాజు లాంటి హిట్ చిత్రం తర్వాత రూపొందించనుండడంతో ఈ సినిమాపై మంచి అంచనాలే ఏర్పడ్డాయి. ఈ సినిమాలో చిరు కొడుకు పాత్రలో నటించేందుకు సిద్ధు జొన్నలగడ్డకు అవకాశం వచ్చిందని జోరుగా ప్రచారం సాగింది.ఈ సినిమా కోసం సిద్ధు ఏకంగా 4 కోట్ల రూపాయల రెమ్యునరేషన్ తీసుకుంటున్నారని వార్తలు వచ్చాయ.అంతా సెట్ అయింది అనుకునేలోపే ఇప్పుడు షాకింగ్ వార్త బయటకు వచ్చింది. సిద్ధు.. ఈ పాత్ర చేయడానికి ఆసక్తి చూపట్లేదని కొత్త ప్రచారం తెర పైకి వచ్చింది. మరి ఇందులో నిజమెంతో తెలియదు కానీ ఈ వార్త చక్కర్లు కొడుతోంది.దర్శకుడు కళ్యాణ్ కృష్ణ.. సిద్ధు స్థానంలో మరో హీరో కోసం వెతుకున్నారట. ప్రస్తుతం అదే పనిలో ఉన్నారట. పలువురు పేర్లను పరిశీలిస్తున్నారని తెలిసింది. చూడాలి మరి ఒకవేళ ఇదే నిజమైతే ఇప్పుడు సిద్ధు స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారో..ఇకపోతే ఈ మెగాస్టార్ చేయబోయే ఈ కొత్త సినిమా.. మలయాళ హిట్ చిత్రం 'బ్రో డ్యాడీ'కి రీమేక్ అని తెలిసింది. సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ లోగా చిరు నుంచి భోళాశంకర్ సినిమా.. థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.





## మెప్మా ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు





ఎమ్మిగనూరు టౌన్ జూలై 12 విభారె న్యూస్:-పొదుపు సంఘాలు ఉత్పత్తులను మెప్మా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ వద్ద స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ స్టాల్స్ ను వైసీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలు ఆర్థికంగా పురోగతి సాధించేందుకు వారి ఉత్పత్తులకు సరైన మార్కెట్ లభిస్తే బాగుంటుందన్నారు.పొదుపు సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి చేయూతనందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకే రాజు, మెప్మా అధికారులు, పొదుపు గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి ప్రత్యేక పూజలు.



కర్నూలు జూలై 12 విభారె న్యూస్.శని త్రయోదశి సందర్భంగా 15-07-2023 శనివారము రోజున శని భగవానుని పూజించడం ద్వారా ఏలినాటి శని, అర్థాష్టమ శని ,దోషాలు నివారణ, శని బాల అరిష్ట దోషము తొలగిపోతాయి. మృగశిర నక్షత్రపయుక్త శని త్రయోదశి కాబట్టి శనికి తైలాభిషేకం, మృగశిర ప్రయుక్త శని సంపూర్ణ హోమము జరుగును. విశేషంగా సాయంత్రం ప్రదోషకాల సమయంలో (గం.5:30) మృగశిర నక్షత్ర ప్రయుక్త శని సంపూర్ణ హోమము, మృత్యుంజయ హోమము జరుగును.శని కి నువ్వుల నూనెతో తైలాభిషేకం 200 /-శని సంపూర్ణ హోమం మృత్యుంజయ హోమం 3500 /-హోమ సంకల్పం 116 / -సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:+918985806794+918668087703గూగుల్ పే, ఫోన్ పే8896123777.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరిని సన్మానించిన పురుషోత్తం రెడ్డి దంపతులు.



కర్నూలు జులై 12 విభారె న్యూస్.ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన దగ్గుబాటి పురందరేశ్వరుని ఆదోని డివిజన్ ఇన్చార్జి పురుషోత్తం రెడ్డి దంపతులు బుధవారం హైదరాబాద్ లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువతో సన్మానించి శ్రీ గురు రాఘవేంద్ర స్వామి చిత్రపటమును, ప్రసాదమును అందజేశారు. అనంతరం ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలును తెలియజేశారు.

# ఉర్దూ యూనివర్సిటీపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ.



**- హంగులు ఆర్భాటాలకే సరిపోయింది.**
**- మైనారిటీ ఓటు బ్యాంకు కోసం పబ్లిసిటీ.**
**జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎన్ మహమ్మద్ నూర్.**

కర్నూలు జూలై 12 విభారె న్యూస్.ఉర్దూ యూనివర్సిటీ పై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎన్ మహమ్మద్ నూర్ విమర్శించారు. బుధవారం ఉర్దూ యూనివర్సిటీ భవనాన్ని చూసి వచ్చిన అనంతరం బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ హంగులు అర్భటలకే ప్రభుత్వం సరిపోయిందని, ఉర్దూ యూనివర్సిటీ పై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, మైనారిటీ ఓటు బ్యాంకు కోసం ప్రచారం చేస్తుందని రాష్ట్ర విభజన అనంతరం మైనారిటీ లకు ఉన్నత విద్యను అందించేందుకు కర్నూలు నగరంలో 2016 సంవత్సరంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అబ్దుల్ హక్ పేరిట ఉర్దూ యూనివర్సిటీని స్థాపించారని నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు రాష్ట్రాన్ని పాలిస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని కేవలం శిలాఫలకం వేసి కాస్త నిధులు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఓర్వకల్లులో యూనివర్సిటీ బిల్డింగ్ నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయిందని రాష్ట్రంలో 2019 లో ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నేటి వరకు నిధుల కేటాయింపు ఏ మాత్రం లేదని రాష్ట్ర బడ్జెట్ లో ఉర్దూ యూనివర్సిటీకి అతి తక్కువ బడ్జెట్ ను కేటాయించడం ప్రభుత్వానికి మైనారిటీలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని 2018-2019 లో రూ.2 కోట్లు, 2019-2020 లో రూ.2 కోట్లు,2021-2022 లో రూ.1 కోటి 11 లక్షలు, 2022-2023 లో రూ.1 కోటి 20 లక్షలు ఇవ్వడం దారుణమని, బడ్జెట్ కేటాయింపు పెరగాలి కానీ తగ్గించడం పాలనకు అర్హత లేని ప్రభుత్వం ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నం చేస్తుందని కేవలం ఉద్యోగుల జీతాలు కోసం చాలి చాలాని నిధులు కేటాయించడం సిగ్గు చేటని వాస్తవానికి ఉద్యోగుల జీతభత్యాల కోసం ఏడాదికి 2 కోట్ల రూపాయలు కావాల్సి ఉండగా దాని కన్న తక్కువ బడ్జెట్ ఇవ్వడం ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా లేదని ఇక బిల్డింగ్ నిర్మాణంకు ఇచ్చే కాపిటల్ గ్రాంట్, యూనివర్సిటీ మైంటెనెన్సుకు ఇచ్చే గ్రాంట్ లో అస్సలు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకపోవడం మైనార్టీలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ స్పష్టంగా కనిపిస్తుందని, ఇక నియామకాల విషయానికి వస్తే వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ తప్ప అందరు కాంట్రాక్టు,డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ కూడా డెప్యూటేషన్ పై ఉన్నారని కనుక వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉర్దూ యూనివర్సిటీ సమస్యలను పరిష్కరించాలని మహమ్మద్ నూర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా హుస్సేన్, నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హబీబ్ ఖాన్, కోడుమూరు వషీబాషా,హోలగుంద అమనుల్లా మొదలగువారు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

**జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**



నంద్యాల మా ప్రతినిధి జూలై 12 విభారె న్యూస్ :-మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్య మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సీజనల్ వ్యాధుల అప్రమత్తతపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభమైన నేపథ్యంలో త్రాగునీరు కలుషితమై మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు క్లోరినేట్ చేసిన తాగునీటినే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, పట్టణ వీధుల్లోని లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉండే నీటిలో ఆయిల్ బాల్స్ వేసి కలుషిత ప్రభావాన్ని అరికట్టాలన్నారు.జిల్లాలో ఉన్న 775 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులను ప్రతి నెల 5వ తేదీ, 20వ తేదీలలో శుభ్రపరచడంతో పాటు సంబంధిత తేదీలను బోర్డుపై ప్రదర్శించాలన్నారు.త్రాగునీటిని క్లోరినేట్ చేసి, నీటిని సరఫరా చేసిన సమయాలకు సంబంధించిన రిజిస్టర్, చేతిపంపులు, పైప్లైన్ లకు సంబంధించిన అస్సెస్ట్ రిజిస్టర్, ఓహెచ్ఆర్ఎస్ క్లీనింగ్ అమలు తేదీ రిజిస్టర్ తదితరాలను ఖచ్చితంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 460 వాటర్ ప్లాంట్లలో సురక్షిత మంచి నీటి టెస్టులు నిర్వహించి నిబంధనల మేరకు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో పారిశుధ్యం మెరుగుదలపై శానిటరీ ఇన్స్పెక్టర్ కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న 38 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, 36 బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, 16 గిరిజన వసతి గృహాల్లో పనిచేయని ఆర్వో ప్లాంట్లను గుర్తించి తగు మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంక్షేమ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో పనిచేయని ఆర్ఓ ప్లాంట్ల మరమ్మత్తులకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించిన కిట్స్, వైద్య సామాగ్రి, మందులు ప్రతి మెడికల్ ఆఫీసర్ దగ్గర అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో ను కలెక్టర్ ఆదేశించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు సమయపాలన పాటించి క్రమం తప్పకుండా విధులకు హాజరై చిత్తశుద్ధితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, అన్ని మండలాల వైద్యాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ముద్ర లోన్లు ఇవ్వాలి.




**- బ్యాంకు ముందు నిరసన తెలియజేస్తున్న చేనేత కార్మికులు.**

ఎమ్మిగనూరు జూలై 12 విభారే న్యూస్.చేనేత కార్మికులకు ముద్ర లోన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు కుమార్,పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు కామార్తి లక్ష్మన్న ఉపాధ్యక్షులు కునే కృష్ణ పట్టణ కార్యదర్శి కాలప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో 50 మంది చేనేత కార్మికులతో బ్యాంకుల వద్ద ధర్నా చేయడం అయినది ఈ సందర్భంగా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ చేనేత జిల్లా కార్యదర్శి కామర్తి రాజు చేనేత జిల్లా కమిటీ సభ్యుడు కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ముద్ర రుణాల కొరకు అర్జీలు పెట్టి కొన్ని నెలలు కావస్తు నప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి చేనేత కార్మికులకు పూచికత్తు లేకుండా లక్ష రూపాయల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలని వారు అన్నారు.ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు ఆంధ్ర ప్రగతి బ్యాంకు యూనియన్ బ్యాంకు కెనరా బ్యాంకు లా మేనేజర్లతో కలిసి వినతి పత్రం సమర్పించడం అయినది దానికి బ్యాంక్ ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి చేనేత కార్మికులకు ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా కమిటీ సభ్యులు శీను తిమ్మప్ప వెంకటేశులు ఎల్లప్ప తదితరులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## డివైడర్లలో మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి.

ఎమ్మిగనూరు టౌన్ జులై 12 విభారె న్యూస్.పట్టణంలోని ఓం శాంతి సర్కిల్ నుండి అన్నమయ్య సర్కిల్ వరకు డివైడర్ల యందు బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరి లు,మేస్త్రి లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## తాలుకా సీఐ బాధ్యతలు చేపట్టిన దస్తగిరి బాబు




నంద్యాల మా ప్రతినిధి జూలై 12 విభారె న్యూస్ :- గత కొద్దిరోజుల ముందు నంద్యాల జిల్లాలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బదిలీలు జరిగాయి.నంద్యాల జిల్లాలో గత కొంతకాలంగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన సీఐ దస్తగిరి బాబు . బుధవారం నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ లో వలయాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం సిఐ దస్తగిరి బాబు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి గారిని జిల్లా పోలీస్ కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు మెరుగైన సేవలు.

**--ఛైర్ పర్సన్ మహాబున్నిసా**



నంద్యాల మా ప్రతినిధి జూలై 12 విభారె న్యూస్ :-జగనన్న సురక్ష పథకంతోనే ప్రజలు మెరుగైన సేవలు పొందే అవకాశం ఉందని మున్సిపల్ ఛైర్ పర్సన్ మహాబున్నిసా పేర్కొన్నారు. బుధవారం 11 వ వార్డు కు సంబంధించి రామకృష్ణ కాలేజీ ఆడిటోరియంలో మరియు టెక్కే మార్కెట్ యార్డు యందు 13-14-15-16. వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష క్యాంపును కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మహాబున్నిసా మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి రావడంతో, మంచి జరుగుతుందన్నారు . జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను క్యాంపు యందు పంపిణీ చేశారు. వాలంటీర్ల సేవలు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ . ఇంకా ఎవరైనా సర్టిఫికెట్లు పొందని వారు ఉంటే అప్లై చేసుకోవచ్చును. వారికి స్పెషల్ క్యాంపు లో సర్టిఫికెట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. . ఒక పైసా కూడా ఖర్చు లేకుండా ఉచితంగానే జగనన్న సురక్షలో ప్రజలు వివిధ రకాలైన సేవలు పొందే అవకాశం ఉందన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందన్నారు . ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు 13 వ వార్డు కౌన్సిలర్ కాల్వ సరస్వతి. 14 వార్డు కౌన్సిలర్ ఆర్లగడ్డ విమలమ్మ . 15 వార్డు కౌన్సిలర్ మార్తుల అనుషా . 16 వ వార్డు కౌన్సిలర్ వాసగిరి విజయ భాస్కర్ . .వైయస్ ఆర్ పార్టీ నాయకులు .మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి. డీఈలు జయ భారత్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. ఇన్ చార్జ్ ఆర్ ఓ. మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది. గ్రుహ సారధులు. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల లో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య యాత్ర



నంద్యాల మా ప్రతినిధి జూలై 12 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో బుధవారం . తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యం లో భూమా నివాసం నుంచి బైక్ ర్యాలీ గా బయలుదేరి నంద్యాల నియోజకవర్గం లోని ప్రధమనందీశ్వర స్వామి దేవస్థానంలో వినాయకుని గుడి,శివాలయం గుడి లలో ప్రత్యేక పూజా కార్యక్రమం లో నిర్వహించిన అనంతరం , ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం, చైతన్య రథం బస్సు లో ఉమ్మడి జిల్లా నాయకులతో ప్రయాణించి ,గతం లో చంద్ర బాబు గారి అధికారం లో ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన శకునాల దగ్గర ఉన్న నందమూరి నగర్ బ్రిడ్జ్, టిడ్కో గృహాలు,ఎన్టీఆర్ షాధి ఖాన, పంప్ హౌస్. టీడీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. భూమా బ్రహ్మానంద రెడ్డి ,మాండ్ర శివనంద రెడ్డి ,లాయర్ రాంచంద్రరావు సెల్ఫీలు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి,లాయర్ రాంచంద్రరావు,జిల్లెల్ల శ్రీరాములు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**